30 . 09. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 123 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



సద్దుల బతుకమ్మ సందర్భంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో బతుకమ్మ తో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దంపతులు

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 29:



## గ్రామీణ ప్రాంతాల స్ఫూర్తికి అద్దం పట్టిన మేళా

**మహిళా శక్తి బజార్‌ను సందర్శించిన గవర్నర్**

**రాజ్‌భవన్‌లో ఘనంగా బతుమ్మ వేడుకలు**

**హైదరాబాద్,సెప్టెంబర్29( వెలుతురు):**
శిల్పారామం పక్కన ఉన్న 'ఇందిరా మహిళా శక్తి బజార్'లో








## ప్రపంచ దేశాలన్నీ మనవైపు చేస్తున్నాయి

- మహాకాళి ఆలయంలో హారతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

# మోగిన స్థానిక ఎన్నికల నగారా







- మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహణ
- తొలుత ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు
- తరవాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని

**తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బిసి రిజర్వేషన్లపై భారీ కసరత్తు జరిగినా చివరకు 42 శాతం బిసి రిజర్వేషన్లకు జివో విడుదల కావడంతో స్థానికఎన్నికలకు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5,749 ఎంపీటీసీ, 656 జడ్పీటీసీ స్థానాలకు, 12,733 గ్రామపంచాయతీలు, 1లక్షా12వేల288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని వివరాలు వెల్లడించారు.**

**హైదరాబాద్,సెప్టెంబర్29( వెలుతురు) :** మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల కమిషన్. ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామన్నారు ఎన్నికల అధికారులు. ఇక ఎన్నికల్లో భాగంగా 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరగనున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీమొదటి విడత ఎన్నికలు

## తెలంగాణలో అక్టోబర్ 1 వ తేది నుండి సీసీఐ పత్తి కొనుగోలు చేసేలా చొరవ చూపాలి

- కేంద్ర జౌళి శాఖ మంత్రివర్యులు గిరి రాజ్ సింగ్ కి లేఖ రాసిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:** రాష్ట్రంలో సీసీఐ, అక్టోబర్ 1 వ తేది నుండి పత్తి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర జౌళిశాఖ మంత్రివర్యులు గిరిరాజ్ సింగ్ కి



## ఫ్లడ్ డ్యామేజ్ రోడ్ల వివరాలపై మంత్రి ఆరా

**ఆర్ అండ్ బి శాఖ పై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష**

**టిమ్స్ హాస్పిటల్స్,మెడికల్ కాలేజీలు, ఐడిఓసి ల పనుల పురోగతిపై సమీక్షించిన మంత్రి**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:** ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని పలు పనుల పురోగతిపై సోమవారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల డ్యామేజ్ అయిన రోడ్ల వివరాలపై మంత్రి ఆరా తీశారు. 1062 ప్రాంతాల్లో,1370 కి.మీ స్టేట్ రోడ్స్ దెబ్బతిన్నాయని,68 రోడ్లు కోతకు గురికాగా,38



## మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు

**అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు మండలాల వారీగా కమిటీలు**

**గ్రామాలన్నింటికి చేరిన సంక్షేమ పథకాలు... అభ్యర్థులకు బలమవుతాయి**



**కూసుమంచి వెలుతురు సెప్టెంబర్ 29:** మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ....ఏ

# "స్థానిక" సమరానికి బీజేపీ సై....

**ఢిల్లీలోనే కాదు.... ఈసారి గల్లీ గల్లీలోనూ కాషాయ జెండా ఎగరేయబోతున్నాం**



**స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి బీజేపీ సిద్ధంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. "నాకు రాజకీయ జన్మనిచ్చిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజల కోసం, కాషాయ జెండాను నమ్ముకున్న నా కార్యకర్తలను గెలిపించడం కోసం ఢిల్లీ ఎన్నికల్లోనే కాదు... గల్లీ ఎన్నికల్లోనూ కొట్లాడేందుకు నేను సిద్ధం. స్థానిక సమరంలో ఈసారి బీజేపీ కొత్త చరిత్రను లిఖించబోతోంది. కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలపై కాషాయ జెండా ఎగరేసి తీరుతాం" అని స్పష్టం చేశారు.**

- ఐపీఎల్, ఆసియా కప్ భారత్ దే....
- పల్లెలకు పైసలిస్తోంది కేంద్రమే
- బీఆర్ఎస్ పాపాలనూ ప్రజల ముందుంచుతాం
- రేపు జరగబోయే కేపీఎల్, ఎస్పీఎల్ కప్ కాషాయానిదే
- పల్లెపల్లెనా కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగడతాం
- కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలను కైవసం చేసుకుని కొత్త చరిత్రను లిఖిస్తాం
- పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ లను గెలిపిస్తే ఊరు వల్లకాడే...
- స్థానిక నగారా నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు...

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 29:** ఆసియా కప్, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లలో ఇండియా ఘన విజయం సాధించినట్లుగానే రేపు జరగబోయే కరీంనగర్ పల్లె లీగ్ (కేపీఎల్ లీగ్), సిరిసిల్ల పల్లె లీగ్ (ఎస్పీఎల్) స్థానిక పోటీల్లోనూ బీజేపీ అభ్యర్థుల గెలుపు తథ్యమన్నారు. పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి పనిచేస్తున్న నిఖార్సైన బీజేపీ కార్యకర్తలకే ఈసారి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో టిక్కెట్లు ఇస్తామని ప్రకటించారు. టిక్కెట్లు ఇవ్వడంతోపాటు గెలిపించుకుని కాషాయ కార్యకర్తల నుదుటిన విజయ తిలకం దిద్దుతామని తెలిపారు. సోమవారం రోజున స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఏమన్నారంటే... స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన స్వాగతిస్తున్నాం. నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనా వైఫల్యాలవల్ల స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యమైనయ్. గత బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలకు నిధులివ్వకపోవడమే కాక

## సరస్వతీ అలంకారంలో కనకదుర్గమ్మ

**అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు**



**విజయవాడ,సెప్టెంబర్29( వెలుతురు:** ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగు తున్నాయి. అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం కావడంతో శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

## పంచాయతీ కార్యదర్శులకు శుభవార్త

**ఎప్పుడు లేని విధంగా పంచాయతీ కార్యదర్శులకు ఏకకాలంలో రూ. 104 కోట్లు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు ధన్యవాదాలు తెలిపిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:** తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల కోసం ఒకేసారి భారీ మొత్తంలో నిధులను విడుదల చేసింది. పంచాయతీ కార్యదర్శుల బిల్లుల క్లియరెన్స్ కోసం



## ఢిల్లీ బిజెపికి కొత్త కార్యాలయం

**ప్రారంభించిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్29( వెలుతురు:** బీజేపీ ఢిల్లీ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి. దీన్ దయాళ్ మార్గ్‌లో కొత్తగా నిర్మించిన ఢిల్లీ బీజేపీ

https://epaper.velthuru.com

జనరల్ వార్తలు

వెలుతురు

## గ్రామీణ ప్రాంతాల స్ఫూర్తికి అద్దం పట్టిన మేళా

కొనసాగుతున్న సరస్ మేళాను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడున్న స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. 'మహిళా స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టాళ్ల భాగున్నాయి. గ్రామీణ ప్రాంతాల స్ఫూర్తి, మార్కెటింగ్ ఇన్నోవేషన్‌కు ఈ మేళా అద్దం పడుతోంది. 20కిపైగా రాష్ట్రాల ప్రతినిధులు ఏర్పాటు చేసిన 150కిపైగా స్టాళ్లు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయి. తెలంగాణలోని నకాశీ చిత్రకళ నుంచి ఒడిశా పట్టచిత్రాల వరకు అన్నీ ఇక్కడ లభిస్తున్నాయి. మేళాను చక్కగా నిర్వహిస్తున్నారు.'ఇందిరా మహిళా శక్తి' నినాదం ద్వారా 65 లక్షల మంది మహిళలు సంఘటితమవుతున్నారు. తెలంగాణలో మహిళా సాధికారత అనేది ఉద్యమంలా ముందుకు సాగడం సంతోషంగా ఉంది. నేను గతంలో పోచంపల్లిని సందర్శించాను. అక్కడ లభించేవి కేవలం చీరలు, దుస్తులే కావు.. తెలంగాణ చరిత్ర సంస్కృతి' అని గవర్నర్ పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చి స్టాళ్లు ఏర్పాటు చేసిన నిర్వాహకులను గవర్నర్ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అంతకుముందు మంత్రి సీతక్క గవర్నర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. మహిళా కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ పాల్గొన్నారు. ఇదిలావుంటే రాజ్‌భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,ఆయన సతీమణి సుధావర్మలు హాజరై బతుకమ్మలను తిలకించారు. వారిని అభినందించారు.

## ప్రపంచ దేశాలన్నీ మనవైపు చేస్తున్నాయి

**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:**

వేల సంవత్సరాల పురాతనమైన సనాతన హైందవ ధర్మం గొప్పదనాన్ని తెలుసుకునేలా ప్రపంచ దేశాలన్నీ మన వైపే చూస్తున్నాయని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శరన్నవరాత్రి సందర్భంగా తొమ్మిది రోజులపాటు అమ్మవారికి చేసే ప్రత్యేక పూజలల్లో మనతోపాటు అందరూ బాగుండాలని అమ్మవారిని కోరుకుంటున్నా మన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బేల మండల కేంద్రం లోని మహాకాళి ఆలయంలో సోమవారం నిర్వహించిన మహా హారతి పూజ కార్యక్రమం లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో కలిసి అమ్మవారికి ఎమ్మెల్యే మహా హారతిని ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ మహాకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం ఇదివరకే రూపాయలు 20 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. హిందువులకు రోజు పండగేనేనని, ప్రతిరోజు పూజా కార్యక్రమాలతో మనతో పాటు అందరూ బాగుండాలని కోరుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు ఇంద్రజిత్. కృష్ణ .రాము. పోతరాజు.నవీన్ మురళీధర్. టర్రే. గణేష్ .నవీన్. సందీప్ హరీష్ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు

ప్రభుత్వం చేసిన విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైంది. ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారు. అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుంది. ఆ తీర్పును స్వాగతిస్తూ... కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. "ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయి" అని అన్నారు. గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు" అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.

## ఫ్లడ్ డ్యామేజ్ రోడ్ల వివరాలపై మంత్రి ఆరా

తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు ఈఎన్సీ మోహన్ నాయక్ వివరించారు. ఓవర్ ఫ్లో ఉన్న 520 గాను 478 చోట్ల తగ్గుముఖం పట్టాయని, 445 చోట్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడితే,375 చోట్ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. సుమారు 306 కోట్ల నిధి వర్స్ దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. తాత్కాలిక, శాశ్వత పునరుద్ధరణ కోసం ఎస్టిమేట్స్ రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రాథమిక అంచనా ప్రకారం తాత్కాలిక పునరుద్ధరణ కోసం 72.49 కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు 1263.33 కోట్లు అవుతాయని అధికారులు వివరించారు. వర్షాలు తగ్గుముఖం పట్టగానే పూర్తి స్థాయి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని,శాశ్వత పునరుద్ధరణ కోసం మళ్ళీ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని ఆర్ అండ్ బి ఈఎన్సీ మోహన్ నాయక్ ను మంత్రి ఆదేశించారు. టిమ్స్ హాస్పిటల్స్,మెడికల్ కాలేజీలు, ఇంటిగ్రేటెడ్ జిల్లా కలెక్టరేట్ల పనుల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. టిమ్స్ హాస్పిటల్స్,మెడికల్ కాలేజీల పనులు వేగం పెంచి నిర్దేశ గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తుది దశకు చేరుకున్న ములుగు,వరంగల్,కరీంనగర్ జిల్లాల కలెక్టరేట్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేందుకు అధికారులు రేయింబవళ్ళు కష్టపడాలన్నారు. నారాయణపేట,ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ల పనుల్లో వేగం పెంచాలని, ఆర్ అండ్ బి పరిధిలో నిర్మితం అవుతున్న ప్రతి భవన నిర్మాణాలు ప్రభుత్వం విధించిన నిర్దేశ గడువులోగా పూర్తి చేయాలని పునరుద్ఘాటించారు. నేషనల్ హైవేలు,ఫ్యూచర్‌సిటీలో ఉన్న ప్లై ఓవర్లు పై ఆరా తీసిన మంత్రి నిర్మాణ పనులు వేగం పెంచాలని చెప్పారు. ఎన్నికల కోడ్ తర్వాత పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహిస్తానని, ముఖ్యమంత్రి తో మాట్లాడి హ్యామ్ రోడ్ల పై ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకువస్తామని మంత్రి అధికారులతో అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఈఎన్సీ మోహన్ నాయక్,సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి,బి.వి రావు,లక్ష్మణ్, ఎం.శ్రీనివాస్ రెడ్డి,కిషన్ రావు లు పాల్గొన్నారు.

## సరస్వతీ అలంకారంలో కనకదుర్గమ్మ

ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దుర్గమ్మ వారి దర్శనానికి సాధారణ భక్తులకు ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. భక్తుల కోసం నిర్మిస్తున్న అన్న ప్రసాద భవనం మరో ఆరు నెలల్లో పూర్తవుతుందని చెప్పారు. సోమవారం ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో కొలువు తీరిన శ్రీదుర్గమ్మ వారికి సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయం బయట సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. రూ.25 కోట్లతో 1500 మంది భక్తులు భోజనం చేసే విధంగా అన్న ప్రసాద భవనం నిర్మిస్తున్నామన్నారు. రూ. 27 కోట్లతో 3 నెలల్లో ప్రసాదం తయారీ కేంద్ర పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. అలాగే రూ.5.5 కోట్లతో ప్రధాన ఆలయం వద్ద పూజా మండపానికి సంబంధించిన నిర్మాణ పనులు చేపట్టామని చంద్రబాబు నాయుడు వివరించారు. సతీసమేతంగా ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. చినరాజగోపురం వద్ద స్థానాచార్యులు శివ ప్రసాద్‌శర్మ సీఎంకు పరివేష్టం కట్టారు.

## రంగారెడ్డి..పాలమూరు ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా.?

**- కేటీఆర్‌కు మంత్రి జూపల్లి సవాల్**

**హైదరాబాద్, సెప్టెంబర్29( వెలుతురు):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. పాలమూరు రంగారెడ్డిపై కేటీఆర్ చెప్పినవన్నీ అబద్ధాలే అని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై కేటీఆర్ అయినా హరీష్ రావు అయినా చర్చకు రావాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90 శాతం పనులు పూర్తి చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తా అని అన్నారు. లేదంటే మీరు రాజీనామా చేస్తారా.. అని ప్రశ్నించారు. తాను కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందో రాదో అన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను ఏం మాట్లాడానో పూర్తి వీడియో చూస్తే తెలుస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ చర్చకు వస్తే.. పూర్తి వీడియో చూపిస్తా అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు రూ.8 లక్షల కోట్లు బాకీ ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పులి పంజా విసిరితే బీఆర్ఎస్ గద్దె దిగిందని మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణలో అక్టోబర్ 1 వ తేది నుండి సీసీఐ పత్తి కొనుగోలు చేసేలా చొరవ చూపాలి

రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు లేఖ ద్వారా కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ సీజన్‌లో 43.29 లక్షల ఎకరాల్లో పత్తి సాగయిందని, సుమారు 24.70 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. పత్తి సాగు చేసేవారిలో ఎక్కువశాతం చిన్న, సన్నకారు రైతులే ఉన్నారని, వీరి జీవనోపాధి %మీరా% కొనుగోళ్లపైనే ఆధారపడి ఉందని వివరించారు. గత వారం సీసీఐ ప్రతినిధులు, జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ ప్రతినిధులు, మార్కెటింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి, పత్తి ఉత్పత్తి, మార్కెట్ ధరల పరిస్థితి, %మీరా% అమలు, రైతులకు చెల్లింపులు, జిన్నింగ్ %ఉ% ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాట్లు, రవాణా సమస్యలు, డిజిటలైజేషన్, రైతుల రిజిస్ట్రేషన్, స్థానిక కమిటీలు, ఫిర్యాదు పరిష్కారం వంటి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించడం జరిగిందని మంత్రిగారు అన్నారు. అయితే ప్రస్తుత సీజన్‌లో సీసీఐ (%జిజీకీఱ జిశీ్‌‌ఱశీఅ జశీతీజూశీతీa‌ఱశీఅ లీa xఱఅఱ్‌బ%) రెండు సార్లు టెండర్లు పిలిచినా, కొత్త మార్గదర్శకాలలో ఉన్న కొత్త నిబంధనల కారణంగా జిన్నింగ్ మిల్లర్లు పాల్గొనడం లేదు. దాంతో పత్తి కొనుగోలు నిలిచిపోయి, రైతులు నష్టపోతున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.గత సంవత్సరం (2024-25) విజయవంతంగా అమలైన విధానాన్నే కొనసాగించాలని తెలంగాణ కాటన్ మిల్లర్స్ %ఉ% ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరుతోందని, ముఖ్యంగా %ను1, ను%2 అలాట్మెంట్లు, లింట్ రికవరీ శాతం, ఫోర్త్‌నైట్ వారీగా జోన్ల వారీ లింట్ శాతం నిర్ణయం, రైతుల స్లాట్ బుకింగ్, ఏరియా మ్యాపింగ్ అంశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారని వివరించారు. అదేవిధంగా రైతుల పత్తి కొనుగోళ్ళు సక్రమంగా జరిగేందుకు ప్రతి కొనుగోలు కేంద్రంలో స్థానిక మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కమిటీలు తేమ శాతం, నాణ్యత, తూకం, ధరల విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పర్యవేక్షించాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5779, వాట్సాప్ హెల్ప్‌లైన్ 88972 81111 కొనసాగుతాయని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం మరియు జిన్నింగ్ %ఉ% ప్రాసెసింగ్ మిల్లులలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, రోజువారి క్రయ విక్రయాలను పరిశీలించేందుకు డైరెక్టరేట్ లో కమాండ్ కంట్రోల్ రూం సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. గోదాముల నుండి మిల్లులకు పత్తి రవాణాలో ఎలాంటి ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు %మీరా% హామీగా అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని , పత్తి రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా, పారదర్శకంగా మరియు వేగంగా కొనుగోళ్లు జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. సీసీఐ, మార్కెటింగ్ శాఖ, జిల్లా కలెక్టర్లు, రైతు సంఘాలు సమన్వయంతో పనిచేస్తే ఈ సీజన్ విజయవంతమవుతుందని మంత్రి గారు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో పత్తి ధర క్వింటాల్‌కు మార్కెట్ లో ?6,700 మాత్రమే ఉందని, ఇది %మీరా% అయిన ?8,110 కంటే ?1,410 తక్కువగా ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో రైతులు డిస్ట్రెస్ సేల్స్‌కి గురయ్యే ప్రమాదం ఉందని మంత్రిగారు ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

జగనున్నాయి. ఇక అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో దశ ఎన్నికలు జరగనుండగా.. అక్టోబర్ 31న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 4న రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జగనున్నాయి. ఇక చివరగా నవంబర్ 8న మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. మొత్తంగా రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీనితో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అయితే రాష్ట్రమంతటా ఎన్నికల సందడి మొదలవగా కొన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోవడం లేదని ఎస్ఈసీ ప్రకటించింది. కరీంనగర్, ములుగు జిల్లాల్లో 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీలకు 246 గ్రామ వార్డులు ఎన్నికలకు దూరంగా ఉండనున్నాయని స్పష్టం చేశారు. కోర్టు కేసుల కారణంగా ఇక్కడ ఎన్నికల నిర్వహణ సాధ్యం కావడం లేదని, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ స్థానాల్లో ఎన్నికలు జరగబోవని తెలిపారు. ములుగు జిల్లాలోని 25 గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లాలోని 2 పంచాయతీలకు ఎన్నికలు లేవని స్పష్టం చేశారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11
పరిశీలన: అక్టోబర్ 12
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15
ఎన్నికల తేదీ- అక్టోబర్ 23
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- రెండో విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15
పరిశీలన: అక్టోబర్ 16
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 19
ఎన్నికల తేదీ- అక్టోబర్ 27
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

గ్రామ పంచాయతీ ఎన్నికలు- తొలి విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19
పరిశీలన: అక్టోబర్ 20
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 23
ఎన్నికల తేదీ, ఫలితాలు- అక్టోబర్ 31

గ్రామ పంచాయతీ ఎన్నికలు-రెండో విడత
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 21
చివరి తేదీ: అక్టోబర్ 23
పరిశీలన: అక్టోబర్ 24
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 27
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 4


గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 25
చివరి తేదీ: అక్టోబర్ 27
పరిశీలన: అక్టోబర్ 28
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 31
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 8

# "స్థానిక" సమరానికి బీజేపీ సై....

అభివృద్ధి పేరుతో నాటి సర్పంచులు చేసిన పనులకు కూడా బిల్లులివ్వకుండా వేధించింది. కేంద్రం నుండి వచ్చిన నిధులను సైతం దారి మళ్లించింది. కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్ద పైసలేవంటూ స్థానిక సంస్థలకు నిధులివ్వకుండా ఈ పార్టీ చేతులెత్తేసింది. దేశ చరిత్రలో 22 నెలలుగా పంచాయతీలకు నయాపైసా విడుదల చేయని రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలంగాణ మాత్రమే. పంచాయతీ సిబ్బంది జీతాలివ్వడం లేదు. ట్రాక్టర్లకు డీజిల్ పైసలు కూడా ఇవ్వడం లేదు. పంచాయతీల్లో అంతో ఇంతో అభివృద్ధి చెందుతోందంటే ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వమే కారణం. ఏటా క్రమం తప్పకుండా పంచాయతీలకు ఠంచన్ గా నిధులను ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమే. జాతీయ ఉపాధి హామీ పథకం మొదలు సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్(సీఆర్ఐఎఫ్), ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన దాకా ఈరోజు గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతో చేస్తున్నవే. స్థానిక సంస్థల పాలక మండళ్ల గడువు ముగిసి రెండేళ్లు కావొస్తున్నా కాంగ్రెస్ పాలకులు ఎన్నికలను నిర్వహించకపోవడంవల్ల రాజ్యాంగం ప్రకారం కేంద్రం నుండి వచ్చే నిధులు కూడా ఆగిపోయాయి. దీనికి ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే కారణం. కేంద్రం నుండి నిధులు ఆగిపోవడంతో మళ్లీ ఎన్నికలు నిర్వహించి ఆ నిధులను తెచ్చుకోవాలనుకుంటున్నారే తప్ప స్థానిక ఎన్నికలు నిర్వహించి గ్రామాలను, మండలాలను అభివృద్ధి చేసుకుందామనే ఆసక్తి కాంగ్రెస్ పాలకులకు లేనే లేదు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ చేసిన మోసాలను ఇంటింటికీ తీసుకెళ్లి ఎండగడతాం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని వెల్లివెరిస్తాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ చేసిన పాపాలను సైతం వివరించి ప్రజల ముందు దోషులుగా నిలబెడతాం. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మాయ మాటలు నమ్మి గెలిపిస్తే ఈసారి ఊరు వల్లకాడు అవుతుందనే వాస్తవాన్ని ప్రజల ముందుంచుతాం. అదే సమయంలో గ్రామ పంచాయతీలకు మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోపాటు ఆ నిధులవల్ల గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని సైతం ఇంటింటికీ వివరిస్తాం. ఢిల్లీలోనే కాదు....ఈసారి జరగబోయే ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గల్లీ గల్లీలోనూ కాషాయ జెండా ఎగరేస్తాం. అత్యధిక మండల పరిషత్ పీఠాలతోపాటు కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలను సైతం కైవసం చేసి ఈ కొత్త చరిత్రను లిఖించబోతున్నాం. బీజేపీ పక్షాన నిలబడే అభ్యర్థులను ఆశీర్వదించి అక్కున చేర్చుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా... ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలకు నేను చెప్పేదొక్కటే. ఈ ఎన్నికల్లో గెలిచే అవకాశమున్న నాయకులకు మాత్రమే టిక్కెట్లు ఇస్తాం. అభ్యర్థుల ఎంపిక కోసం ఇప్పటికే సర్వే టీంలు ఒక దఫా సర్వే పూర్తి చేశాయి. రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో నిన్నటి నుండి సర్వే టీంలు రంగంలోకి దిగాయి. అభ్యర్థుల ఎంపిక విషయంలో పైరవీలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తాం. గెలుపే గీటురాయిగా భావించి టిక్కెట్లు ఇస్తాం. పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేస్తున్న నాయకులు కొన్ని చోట్ల గెలిచే అవకాశం లేకపోయినా, రిజర్వేషన్ల మూలంగా టిక్కెట్లు రాకపోయినా నిరాశ చెందవద్దు. వారికి పార్టీలో, ఇతరత్రా పదవుల్లో సముచిత స్థానం కల్పించి గౌరవిస్తాం. అంతిమంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి అత్యధిక స్థానాలు సాధించి కాషాయ జెండా సత్తాను చాటాలని కోరుతున్నా...

# సాగునీటి సంఘాలతో చెరువుల నిర్వహణ

**- స్థానిక ఎన్నికల అనంతరం నిర్ణయం**
**- ఆల్మట్టిపై కెటిఆర్ అసంబద్ధ విమర్శలు**
**- మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్,సెప్టెంబర్29( వెలుతురు):**

సాగునీటి సంఘాలతో చెరువులు, కాలువలు నిర్వహించాలని సీఎం నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. స్థానిక ఎన్నికల అనంతరం దీనిపై నిర్ణయం తీసుకుంటామన్నారు. సాగునీటి వినియోగదారుల సంఘాల అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. మొదట చెరువులతో ప్రారంభించి పెద్ద ప్రాజెక్టుల వరకు విస్తరిస్తామన్నారు. ప్రతి సంఘానికి నీటిపారుదలశాఖ నుంచి ఒక అధికారి కన్వీనర్‌గా ఉంటారని చెప్పారు. రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్, సభ్యులతో చర్చించిన తర్వాత సంఘాలు ఏర్పాటు చేస్తాం. నీటి వినియోగదారుల సంఘాలు ఏర్పాటు చేయాలని గతంలో కోదండరెడ్డి కోరారు. ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచాలన్న కర్ణాటక నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో వాదిస్తాం. కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులపై రాజీపడే ప్రశ్నే లేదు. ప్రాజెక్టులపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆల్మట్టి ప్రాజెక్టుపై చేసిన కామెంట్స్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ ప్రాజెక్టులపై పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అడ్డగోలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆల్మట్టి ఎత్తు పెంచొద్దని సుప్రీంకోర్టు స్టే ఉందని ఆయన గుర్తుచేశారు. ఆల్మట్టి ఎత్తు పెంపుకు తాము వ్యతిరేకమని తేల్చి చెప్పారు. ఏట్టి పరిస్థితుల్లో ఎత్తు పెంచకుండా అడ్డుకుంటామని ఉత్తమ్ ధీమా వ్యక్తం చేశారు. ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచకుండా సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు. కోర్టులో వాదనల కోసం సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించామని తెలిపారు. కృష్ణా, గోదావరి నీటి వాటాలో కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నదీ జలాల్లో తెలంగాణకు అన్యాయమే జరిగిందని ఆరోపించారు. కేటీఆర్ తన మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఉత్తమ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుమ్మిడిహట్టి ఆనకట్ట కోసం సవరణలతో డీపీఆర్ సిద్ధం చేస్తాం. కేబినెట్ ఆమోదం తర్వాత ఎన్ఎల్‌బీసీ సొరంగం పనులు చేపడతాం. చిన్న కాళేశ్వరం, కల్వకుర్తిపై కేబినెట్ పరిశీలనకు చర్యలు తీసుకుంటాం అని ఉత్తమ్ తెలిపారు. ఆల్మట్టి ఎత్తు పెంచాలన్న అంశంపై సుప్రీం కోర్టులో స్టే ఉంది. ఈ ప్రాజెక్టు ఎత్తు పెంపునకు మేం వ్యతిరేకం. సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేస్తాం. వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించాం. కృష్ణా, గోదావరి జలాల్లో కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రానికి న్యాయం జరుగుతుంది. గత పదేళ్లలో నదీజలాల విషయంలో రాష్ట్రానికి అన్యాయమే జరిగిందన్నారు. ఇదిలావుంటే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రేపు(మంగళవారం) ఢిల్లీకి వెళ్లనున్నారు. ఉదయం 6:45 గంటలకు శంషాబాద్ నుంచి ఢిల్లీకి పయనం అవుతారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని ఉత్తమ్ కలువనున్నారు. ఈసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ప్రొక్యూర్ చేయాలని కేంద్రాన్ని కోరనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం 52 లక్షల మెట్రిక్ టన్నుల ప్రొక్యూర్మెంట్ మాత్రమే కేంద్రం అనుమతి ఇచ్చిందని చెప్పారు. మిగిలిన ధాన్యం ప్రొక్యూర్మెంట్‌కు కూడా అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని గోదాముల్లో, రైస్ మిల్లుల్లో ధాన్యం నిండిపోయి ఉందన్నారు. ధాన్యం తరలింపుకు 300 ట్రైన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తానని మంత్రి ఉత్తమ్ వివరించారు. మంగళవారం ఢిల్లీ వెళ్లి ప్రహ్లాద్ జోషిని కలుస్తా. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని కోరతాం. రాష్ట్రంలోని గోదాముల్లో, రైస్ మిల్లుల్లో ధాన్యం నిండిపోయాయి. వాటిని తరలించేందుకు 300 రైళ్లు ఇవ్వాలని కోరతామని ఉత్తమ్ వెల్లడించారు.

# అందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు

- దసరా కంటే ముందే బిసి బిడ్డలకు పండుగ వాతావరణం వచ్చింది
- 42% రిజర్వేషన్లు బీసీ బిడ్డలకు ఇచ్చిన వరం
- మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్




**గాంధీ భవన్ వెలుతురు సెప్టెంబర్ 29:**
గాంధీ భవన్లో మంత్రులు వాకిటి శ్రీహరి,పొన్నం ప్రభాకర్ గార్ల మాట్లాడుతూ అందరికీ బతుకమ్మ,దసరా పండుగ శుభాకాంక్షలుదసరా కంటే ముందే బిసి బిడ్డలకు పండుగ వాతావరణం వచ్చింది మాతృమూర్తికి ప్రసవ వేదన అనేది ప్రకృతి ఇచ్చిన వరం 42% రిజర్వేషన్లు బీసీ బిడ్డలకు ఇచ్చిన వరం మేము ఎంతో మాకు అంతా వాటా అని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగణన చేశారు కులగణన ఆధారంగా బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలి అని నిర్ణయించాం మేము ఎవరికి వ్యతిరేకం కాదు...ఎవరి నోటి కాడ ముద్ద లాక్కోవడం లేదు వాస్తవానికి బీసీలకు రిజర్వేషన్లలలో ఇంకా వాటా రావాలి కానీ కుదించుకొని 42% రావాలి అని అడుగుతున్నాం అన్ని పార్టీల బీసీ నాయకులకు నేను కోరుతున్నాను పార్టీ మెప్పుకోసం,నాయకుల మెప్పు కోసం ఎవరు మాట్లాడి సమాజంలో తలవంపులు తెచ్చుకోవద్దు ఇది న్యాయపరమైన కోరిక.... రిజర్వేషన్లు అమలు కాకపోతే బీసీ బిడ్డలు ఇంకా వెనకబడిపోతారు...అని రాహుల్ గాంధీ ఎవరు ఎంతో వారి అంతా వాటా రిజర్వేషన్లు అన్నారు జయలలిత బిసి రిజర్వేషన్ల పెంచి 9 షెడ్యూలు పెట్టినప్పుడు జయలలిత పార్టీ కేంద్రంలో అధికారంలో లేదు.... రాష్ట్రాల్లో ప్రజలు కోరుకుంటున్నారు కాబట్టి కేంద్రం బిల్లుకు ఆమోదం తెలపాలి అంతేకాని మీరే హామీ ఇచ్చారు....మీరే చేయాలి అని బట్ట కాల్చి మీద వేస్తాం అంటే ఎలా? రాష్ట్ర పరిధిలో ఉన్న అన్ని ప్రయత్నాలు చేశాం....ఇప్పుడు కేంద్రం చేయాలి అది చేయకపోగా అనుమానాలు ఉన్నాయి అంటున్నారు....అనుమానాలు ఉంటే వ్యక్తం చేయమని కూడ చెప్పాం... అవేమీ చేయకుండా బిజెపి నాయకులు కాళ్లలో కట్టే పెట్టే ప్రయత్నం చేస్తున్నారు దయచేసి అన్ని వర్గాలను కోరుతున్నాను బీసీ బిడ్డలందరికీ పోటీ చేసే అవకాశం దొరికింది.... దయచేసి అన్ని వర్గాలు సహకరించాలి 42 శాతం రిజర్వేషన్లు వ్యతిరేకించి బీసీ బిడ్డల ఆగ్రహానికి గురికావద్దు.

## ప్రెస్ క్లబ్ లో జమ్మి మొక్కను నాటిన కమిటీ సభ్యులు



**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 29:**
ఊరు ఊరికో జమ్మి చెట్టు.. గుడి గుడికో జమ్మి చెట్టు కార్యక్రమం లో భాగంగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో జమ్మి చెట్టు మొక్కలను ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు సోమవారం నాటారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేణు గోపాల నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వృక్షం జమ్మిని ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. వేదకాలం నుంచి అత్యంత ప్రతిష్ట కలిగిన చెట్టుగా, భక్తి పూర్వకంగా అందరూ పూజించుకునే జమ్మి చెట్లను తెలంగాణ రాష్ట్ర వృక్షంగా ప్రభుత్వం గుర్తించింది. అయితే అనేక కారణాలతో అంతరించిపోతున్న జమ్మి చెట్లను దాని విశిష్టత రీత్యా ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో ఉండేలా.. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ తరపున ఊరు ఊరుకో జమ్మి చెట్టు – గుడిగుడికో జమ్మి చెట్టు నినాదాన్ని జోగినపల్లి సంతోష్ కుమార్ తీసుకున్నందుకు అందరి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ ట్రెజరర్ రాజేష్, సభ్యులు వర్దేల్లి బాపురావుతో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, ప్రెస్ క్లబ్ మేనేజర్ రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు శుభవార్త

ప్రభుత్వం రూ. 104 కోట్లు విడుదల చేసింది. దీంతో పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ అయ్యాయి. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చొరవతో ఈ ఎప్పుడూ లేని విధంగా ఒకే విడతలో ఇంత పెద్ద మొత్తాన్ని విడుదల చేసింది. ఈ చర్యతో పంచాయతీ కార్యదర్శులపై ఉన్న ఒత్తిడి తగ్గి ఊరట లభించింది. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ – "పంచాయతీ కార్యదర్శుల సమస్యలు అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెంటనే స్పందించి రూ. 104 కోట్లు విడుదల చేశారు. ఇంతకు ముందు ఎప్పుడూ లేని విధంగా ఒకేసారి ఇంత పెద్ద మొత్తాన్ని విడుదల చేయడం పంచాయతీ వ్యవస్థ పటిష్టతకు దోహదం చేస్తుంది" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఢిల్లీ బిజెపికి కొత్త కార్యాలయం



కార్యాలయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు ప్రారంభించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్, పలువురు కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమలో పాల్గొన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయానికి సమీపంలోనే ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు కాగా, ప్రస్తుతం పండిట్ పంత్ మార్గ్ నుంచి పని చేస్తున్న ఢిల్లీ బేజీపీ కార్యాలయం ఇక నుంచి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ మార్గ్ నుంచి పనిచేయనుంది. ఇప్పటి వరకూ అ÷–దదెకుండటం, తాత్కాలిక కార్యాలయాల్లో పని చేసిన బీజేపీ కార్యాలయానికి ఇప్పుడు సొంత కార్యాలయం రావడం, అదికూడా నవరాత్రి రోజుల్లో ప్రారంభం కావడం పార్టీ శ్రేణుల్లో సంబరాలు నింపింది. బీజేపీ కొత్త కార్యాలయాన్ని 825 చదరుపు మీటర్ల ప్లాట్‌లో 5 అంతస్తులతో నిర్మించారు. వాహనాల పార్కింగ్ కోసం రెండు బేసమెంట్ లెవెల్స్ ఉన్నాయి. ఎకో–ఫ్రెండీ, అధునాతన సౌకర్యాలతో కార్యాలయాన్ని డిజైన్ చేశారు. గ్రౌండ్ ఎ÷–లోర్‌లో కాన్ఫరెన్స్ రూమ్, రెసెప్షన్ ఏరియా, కాంటిన్, 300 సీట్ల సామర్థ్యం కలిగిన ఆడిటోరియం ఏర్పాటు చేసారు. రెండో అంతస్తులో పార్టీ సెల్స్, సిబ్బందికి వసతి కల్పించారు. మూడో ఎ÷–లోర్ పార్టీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలకు కేటాయించారు. టాప్ ఫ్లోర్‌ను ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్)కు రిజర్వ్ చేశారు. ఢిల్లీ ఎంపీలు, రాష్ట్ర స్థాయి ఇన్‌చార్జి నేతలకు రూములు కేటాయించారు. రూ.2.23 కోట్ల వ్యయంతో కొత్త కార్యాలయ నిర్మాణం జరిగింది.

## ఎన్నిక సమయంలో రేషన్ డీలర్ లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:**
ఎన్నిక సమయంలో రేషన్ డీలర్ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. డీలర్ల నిరసన శిబిరానికి హాజరైన ఎమ్మెల్యే వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని రేషన్ డీలర్లు ఎమ్మెల్యేకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఏప్రిల్ నెల నుంచి ఆగస్టు వరకు పెండింగ్ లో ఉన్న రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే చెల్లించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతాయి అనుకున్న డీలర్ల సమస్య గత 10 ఏళ్ళు బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సైతం మోసగిస్తూనే ఉందని అన్నారు. గత బి బీఆర్ఎస్ ప్రభుత్వాని కంటే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూస్తే, ప్రస్తుతం తెలంగాణ ప్రజల బ్రతుకులు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లు అయినదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు వేణుగోపాల్ తో పాటు పలువురు రేషన్ డీలర్లు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వరద ఉధృతి వల్ల నీట మునిగిన ప్రాంతాలను సందర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి

- కర్ణాటకలో భారీ వర్షాలు కురవడంతో మక్తల్ నియోజకవర్గంలో నీట మునిగిన పలు ప్రాంతాలు
- నీట మునిగిన ప్రాంతాలను సందర్శించిన మంత్రి
- ప్రభావిత ప్రాంతాలైన వాసవి నగర్, టై రోడ్, మారుతీ నగర్ ప్రాంతాలను మంత్రి సందర్శించారు
- గత 15 ఏళ్లుగా ఎన్నడూ ఇలాంటి వరద రాలేదు
- అధికారులను ముందుగానే అలర్ట్ చేసి తగిన చర్యలు తీసుకున్నాం
- ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఏలాంటి ప్రాణనష్టం జరగలేదు
- వరదల వల్ల నష్టపోయిన పంట రైతులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుంది -మంత్రి వాకిటి శ్రీహరి






**కృష్ణా మండలం వెలుతురు సెప్టెంబర్ 29:**
కర్ణాటక రాష్ట్రంలో క్లౌడ్ బరెస్ట్ వల్ల కృష్ణానది ఉగ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో వరద నీటిని కిందికి వదలటంతో మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండలంలోని వాసవినగర్,కుసుమూర్తి,ఎన్కె పల్లి,తంగిడి,ఇందుకుర్, మారుతి నగర్ ప్రాంతాలు నీట మునిగాయి.వరద ఎక్కువగా వస్తుంది సమాచారం అందుకున్న మంత్రి వాకిటి శ్రీహరి అధికారులు అందరిని ముందుగానే అలెర్ట్ చేసి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు.సోమవారం రోజు ముంపు ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పర్యటించి పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2008–09 సంవత్సరంలో భారీ వరద వచ్చింది.ఆ తర్వాత మళ్ళీ ఇప్పుడే ఆ స్థాయిలో వరద రావడం జరిగింది.దాదాపుగా 6.5 క్యూసెక్కులకు పైగా వరద నీరు కిందికి రావడం జరిగింది.అన్ని శాఖలను సమన్వయం చేసి ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఎలాంటి నష్టం జరుగలేదు. అయిన సరే ప్రజలు అందరు జాగ్రత్తగా ఉండాలి.ముఖ్యంగా యువత ఏం అవుతుందని ఏమరుపాటుగా ఉండకూడదు. ప్రభావిత ప్రాంతాల ప్రజలను అందరిని గుడే బల్లూరు ప్రభుత్వ పాఠశాల, మేరి పాఠశాలల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆశ్రయం కల్పించాం.వరదల వల్ల పంట నష్టం బాగా జరిగింది.వరద తగ్గిన తరువాత నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని ఎమ్మార్వోని అదేశించాను.నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుంది అన్నారు.

## రాజ్ గోపాల్ రెడ్డి నివాసంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నివాసంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు... ప్రపంచంలోనే తెలంగాణకే ప్రత్యేకమైన పూల పండగ బతుకమ్మను తీరొక్క పూలతో పేర్చి ఆటపాటలతో సందడి చేశారు...పూల మధ్యలో గౌరమ్మను పేర్చి ఆ అమ్మను పూజిస్తూ తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ పాటలతో ఆడి పాడారు.. పేద ధనిక చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా కలిసిమెలిసి అందరం జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని, ప్రకృతినే తల్లిగా ప్రకృతినే దైవంగా భావిస్తూ ఎక్కడా లేని విదంగా తొమ్మిది రోజు లు పూలను పూజించే ప్రత్యేకమైన సాంప్రదాయం తెలంగాణకే సొంతం అన్నారు లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి ఈ బతుకమ్మ వేడుకల్లో రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు...

## హుస్నాబాద్ సద్దుల బతుకమ్మ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్

**దసరా పండుగ సందర్భంగా సాయంత్రం రాంలీలా చేసుకుందాం**

**మంత్రి పొన్నం ప్రభాకర్**





**హుస్నాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:**
తెలంగాణ సాంప్రదాయాలకు ఆచారాలకు ప్రతిక రంగురంగుల పూలతో గౌరమ్మను కొలుచుకుంటూ ఆనందంగా బతుకమ్మ పాటలు పాడుతూ అందరూ చల్లగా ఉండాలని అక్క చెల్లెలు అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు ఈ సంవత్సరం మంచి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తూన్న దసరా పండుగ సందర్భంగా సాయంత్రం రాంలీలా చేసుకుందాం వచ్చే ఏడాది వరకు ఎల్లమ్మ చెరువు అద్భుతంగా సుందరీకరణ చేసుకునేలా పనులు జరుగుతున్నాయి.. మరిన్ని సౌకర్యాలతో పండగ చేసుకుందాం, సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ చెరువు వద్ద బతుకమ్మ వేడుకల్లో





పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్.. బతుకమ్మ ఆడుతున్న మహిళలతో చిన్న, పెద్ద అందరికీ ఆత్మీయంగా పలుకరిస్తూ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. బతుకమ్మ వేడుకలు జరుగుతున్న రేణుక ఎల్లమ్మ చెరువు వద్ద ఏర్పాట్లు పరిశీలించారు.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.. చెరువు అలుగు పోస్తుండడడంతో చెరువు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు..మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు.. స్థానిక నేతలు అధికారులతో కలిసి హుస్నాబాద్ చెరువులో స్పీడ్ లో ప్రయాణం చేశారు.. బతుకమ్మ పండగ ఉత్సవాలను పరిశీలించారు..

# సంపాదకీయం.. ఆపరేషన్ ఆసియా కప్ అదరహో !

ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప ల్లెల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి కూర్చున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడు విశేషాలు తెలుసుకున్నారు. మన సైనికలు పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మానవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన్గ ÷నైల్ పోరులో దాయాది జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా





ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్‌ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్ట్‌లు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3-0తో గెలిచిన టీమ్‌ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు.భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్‌ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భుతం. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తాయి. టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా , కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్, టీమ్‌ను ఎంపిక చేసిన సెలక్టర్ల ను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారని.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ పక్కాగా చేసినందుకు కోచ్‌ను, సెలక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## నల్లధనంలో మోడీ రూపాయి అయినా తెచ్చాడా?

**- చంద్రబాబు 15 ఏళ్ల పదవిలో ఏం చేశారు**

**- మాజీఎంపి చింతామోహన్ ఆగ్రహం**



**అమరావతి,సెప్టెంబర్29( వెలుతురు):**

ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చింతా మోహన్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. 'భారత దేశ వ్యాప్తంగా భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర సాగుతోంది. 11 ఏళ్లుగా ప్రధానిగా మోడీ కొనసాగుతున్నారు. నల్లధనం బయటకు తీస్తా అన్న మోడీ ఇప్పటికి ఒక్క రూపాయి తీసాడా?. మోడీ చెప్పిన వాగ్దానం అమలులో పూర్తిగా ఫెయిల్ అయ్యారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరి ఖాతాల్లో 15 లక్షలు వేస్తామన్న మోడీ ఇంతవరకు ఒక్క పైసా కూడా వేయలేదు. ఒక్క ఉద్యోగం అయినా ప్రధాని ఇచ్చాడా?. ఉద్యోగాలు రాక పట్టభద్రులు పారిశుధ్య కార్మికులుగా మారుతున్నారు' అని చింతా మోహన్ ఫైర్ అయ్యారు. '15 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్రానికి ఏమైనా చేశాడా?. తన సొంత నియోజకవర్గానికి కూడా ఏమి చేయలేదు. అభివృద్ధి అభివృద్ధి అంటున్న చంద్రబాబు కనీసం ఇడ్లీ కొట్టు కూడా పెట్టలేదు. సామాజిక న్యాయం అంటూ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. చంద్రబాబు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కులాల మధ్య గొడవలు పెట్టారు. దళితులకు న్యాయం అంటున్న నీవు 2 ఏళ్ళు సీఎంగా మాదిగలకు ఇవ్వు. దళితులు, మైనార్టీలు సంతోషంగా లేరు. ఒకప్పుడు పేదల గురించి అసెంబ్లీలో మాట్లాడేవారు కానీ.. ఇప్పుడు పరిస్తితి అలా లేదు. పనికిమాలిన మాటలు మాట్లాడుకునేందుకు అసెంబ్లీని వాడుకుంటున్నారు. రాష్ట్రంలో పేరుకే కూటమి.. కానీ వారిలో వారికే ఐక్యత లేదు. రాష్ట్రంలో 2024లో జరిగిన ఎన్నికలు పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఈవీఎం ట్యాంపరింగ్ జరిగినట్లు అనుమానాలు ఉన్నాయి. చంద్రబాబుపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఏర్పడింది. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం పూర్తిగా తప్పు. పెండింగ్ లో ఉన్న 15 మెడికల్ కళాశాలల నిర్మాణాలు పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అమరావతి కి ఉన్న నిధులు మెడికల్ కళాశాలల నిర్మాణానికి లేవా?' అని చింతా మోహన్ ప్రశ్నించారు.

## సరవస్వతీ దేవిగా కనకదుర్గమ్మ

**- ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు**

**విజయవాడ,సెప్టెంబర్29( వెలుతురు):**

ఇంద్రకీలాద్రిపై 2025 దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతు న్నాయి. 'మూలా నక్షత్రం' కావడంతో సోమవారం సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి అర్ధ రాత్రి నుంచే భక్తులను అనుమతించారు. దీంతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. అమ్మవారి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. వినాయక గుడి నుంచి సుమారు 3 కిమీ మేర భక్తులు బారులు తీరారు. ఉదయం 9:30 గంటలకు లక్ష మంది భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారని బెజవాడ ఆలయ అధికారులు తెలిపారు. ఈరోజు 3 లక్షల పైచిలుకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మూల నక్షత్రం సందర్భగా వీఐపీ, వీవీఐపీ దర్శనాలను రద్దు చేశారు. అన్ని క్యూ లైన్‌లలో ఉచిత దర్శనం ఏర్పాట్లు చేశారు. తిరుపతి తరహాలో భక్తులకు హోల్డింగ్ పాయింట్స్, పదికి పైగా కంపట్మెంట్స్ ఏర్పాటు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు వాటర్ బొట్టిల్స్, బిస్కెట్ పాకెట్స్, పాలు, మజ్జిగ పాకెట్స్ పంపిణి చేస్తున్నారు. సరస్వతిదేవి అలంకారంలో దర్శనమిస్తున్న జగన్మాత దుర్గమ్మను కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 4:30 నిముషాలకు సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.


## అఖండ త్యాగమూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

### - ఒక స్ఫూర్తిదాయక గాథ



**మన్నారం నాగరాజు**
సామాజిక రాజకీయ విశ్లేషకులు

**భారత స్వాతంత్ర్యోద్యమం నుంచి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వరకు సాగిన పోరాట గాథలో ఒక మహత్తరమైన పేరు కొండా లక్ష్మణ్ బాపూజీ. ఆయన జీవితమంతా ప్రజల కోసం అంకితం. పదవులు, హెూదాలు, వ్యక్తిగత లాభాలు ఆయనకు ఎప్పుడూ ముఖ్యం కాలేదు. ప్రజల హక్కులు, తెలంగాణ ఆత్మగౌరవం, సమానత్వం ఆయన జీవిత ధ్యేయం. అందుకే ఆయనను ప్రజలు లి"అఖండ త్యాగమూర్తి"లిగా కీర్తించారు.**



1915 సెప్టెంబర్ 27న కొమరంభీం జిల్లా వాంకిడి గ్రామంలో ఒక సాధారణ రైతు కుటుంబంలో కొండా లక్ష్మణ్ జన్మించాడు. గ్రామీణ వాతావరణంలో పెరిగిన ఆయన చిన్నప్పటి నుంచే కష్టాల్ని, అన్యాయాల్ని, అసమానతల్ని చూసి పెరిగాడు. విద్య పట్ల ఆసక్తి కలిగి ఉన్నప్పటికీ, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు ఆయన మనసును ఎక్కువగా ప్రభావితం చేశాయి. విద్య పూర్తిచేసి న్యాయశాస్త్రంలో పట్టా సాధించి న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. కానీ ఆయన న్యాయవృత్తి కేవలం ఉపాధి కోసం కాదు. ప్రజల హక్కులను కాపాడే ఆయుధంగా దాన్ని ఉపయోగించారు. నిజాం పాలనలో బాధపడుతున్న ప్రజలకు ఆయన ఉచితంగా న్యాయం అందించేవాడు. అన్యాయానికి గురైన సాధారణ ప్రజలకు బాపూజీ ఒక ధైర్యస్థంభం. 1938లో పౌరహక్కుల ఉద్యమ సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయ్యారు. పుత్లీబౌలి జైలులో నిర్బంధం అనుభవించారు. కానీ జైలు ఆయన ధైర్యాన్ని తగ్గించలేదు. అంతకుమించి ఉద్యమం పట్ల ఆయన నిబద్ధత పెరిగింది. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని ప్రజలను చైతన్యపరిచారు. అదే కాలంలో ఆబిడ్స్ పోస్టాఫీసుపై, కోఠి బ్రిటిష్ రెసిడెన్సీపై జాతీయ పతాకం ఎగురవేయడం ఆయన ధైర్యానికి అద్భుత ఉదాహరణ. ఆ సంఘటన తెలంగాణ యువతలో విపరీతమైన చైతన్యం నింపింది.ఆంధ్ర మహాసభలో చేరి ఖద్దరు వస్త్రాల ప్రచారం, అమ్మకాన్ని చేపట్టారు. గాంధీజీ చూపిన స్వదేశీ మార్గాన్ని అనుసరించి గ్రామీణ ప్రజల్లో చైతన్యం రగిలించారు.స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆయన రాజకీయ రంగంలోకి అడుగుపెట్టారు. 1952లో ఆసిఫాబాద్ నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజలకు సేవ చేసే అవకాశం పొందారు. ఆ తరువాత పలు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై 1971 వరకు ప్రజా ప్రతినిధిగా కొనసాగారు. ఆయన రాజకీయాలు అధికారం కోసం కాదు, ప్రజల కోసం. 1969లో తెలంగాణ ఉద్యమం ఉధృతమైంది. బాపూజీ ఆ సమయంలో మంత్రి పదవిలో ఉన్నారు. కానీ తెలంగాణ కోసం ఆయన తన పదవిని త్యజించారు. అధికారం కంటే ప్రజల ఆత్మగౌరవం గొప్పదని నిరూపించారు. ఈ సంఘటన ఆయనను నిజమైన తెలంగాణ వాదిగా నిలిపింది. తెలంగాణ ప్రజల్లో ఆయనకు అపారమైన గౌరవం తెచ్చిపెట్టింది. మొదట విశాలాంధ్రకు మద్దతు తెలిపిన బాపూజీ, ఆంధ్ర పాలకుల వివక్షను అనుభవించిన తర్వాత తన అభిప్రాయాన్ని మార్చుకున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం తప్ప న్యాయం జరగదని గ్రహించారు. 1969 ఉద్యమంలో ఆయన పోరాటం, త్యాగం ప్రజల్లో విశేష చైతన్యం రగిలించింది. తెలంగాణ విద్యార్థుల త్యాగాలకు ఆయన గళం కలిపారు. 1996లో తెలంగాణ పీపుల్స్ పార్టీని స్థాపించారు. మలిదశ ఉద్యమంలోనూ ఆయన ప్రధాన పాత్ర పోషించారు. ఆయన నివాసం జలదృశ్యంలోనే టీఆర్ఎస్ పుట్టుక పొందింది. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఒక్కరికీ ఆయన నైతిక మద్దతు అందించారు. 96 ఏళ్ల వయసులో కూడా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్ష చేయడం ఆయన అచంచల నిబద్ధతకు నిదర్శనం. వయస్సు, ఆరోగ్యం లెక్క చేయకుండా చివరి వరకు తెలంగాణ కోసం పోరాడిన ఆయన ధైర్యం అప్రతిమం.బాపూజీ చేనేత రంగానికి చేసిన కృషి చిరస్మరణీయం. చేనేత కార్మికుల సమస్యలను అర్థం చేసుకుని సహకార సంఘాలను బలోపేతం చేశారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ కల్పించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో చేనేతకు ప్రాధాన్యం పెరిగేలా కృషి చేశారు. ఆయన చేనేత పట్ల చూపిన నిబద్ధత వల్లే కార్మికుల్లో ఆయనకు అపారమైన గౌరవం లభించింది. కొండా లక్ష్మణ్ బాపూజీని "అఖండ త్యాగమూర్తి" అని పిలవడానికి కారణం ఆయన జీవితం. మంత్రి పదవిని వదిలిపెట్టడం, వృద్ధాప్యంలోనూ ఉద్యమం కోసం పోరాడటం, ప్రజల కోసం త్యాగం చేయడం - ఇవన్నీ ఆయన మహనీయత్వానికి సాక్ష్యం. అధికారం, పదవులు ఆయనకు తాత్కాలికం. ప్రజా హక్కులు, తెలంగాణ గౌరవం ఆయనకు శాశ్వతం. 2012 సెప్టెంబర్ 21న 97 ఏళ్ల వయసులో బాపూజీ కన్నుమూశారు. ఆయన జీవితకాలంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించకపోయినా, ఆయన కల మాత్రం నిజమైంది. ఆయన త్యాగం, ఆయన పోరాటం ఫలితంగానే తెలంగాణ సాధ్యమైంది.కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ఒక ప్రేరణ. స్వాతంత్ర్యోద్యమం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు సాగిన ఆయన జీవన యాత్ర ప్రజలకు మార్గదర్శకం. పదవి కోసం కాదు, ప్రజల కోసం బతకాలి అని ఆయన చూపించారు. తెలంగాణ చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలుస్తుంది. ప్రతి తరానికి ఆయన జీవితం ఒక స్ఫూర్తి, ఒక దీప్తి.

## తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

**- హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీవారు**

**తిరుమల,సెప్టెంబర్29( వెలుతురు):**

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం ఉదయం 8 గంటలకు శేషాచలాధీశుడు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన



శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్యా వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ,

## రెడ్ బిల్డింగ్ చౌరస్తాలో జట్కా చికెన్, మటన్ స్టోర్ ప్రారంభం

**- ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి**

**వెలుతురు, అంబర్ పేట సెప్టెంబర్ 29 :**





అంబర్ పేట నియోజకవర్గంలోని బాగ్ అంబర్ పేట రెడ్ బిల్డింగ్ చౌరస్తా వద్ద జట్కా (ఒకే దెబ్బతో కత్తిరించే పద్ధతి) చికెన్, మటన్ షాపు ప్రారంభోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంక టేష్, స్థానిక కార్పొరేటర్ పద్మ వెంక టరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బ న్ కట్ చేసి ప్రారంభించారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొనుగోలుదారులకు మంచి నాణ్యమైన మాంసాహారాన్ని అందించాలని సూచించారు. ఎక్కడైతే మంచి నాణ్యత ఉం టుందో అక్కడ మంచి పేరుతో పాటు గిరాకీ ఉంటుందన్నారు. ఈ స్టోర్ ప్రజలకు ఎల్లవేళలా మంచి నాణ్య మైన మాంసాహారాన్ని అందించి షాపు నిర్వాహకులు రవీందర్ రెడ్డి, రాంబాబులు ఉన్న తంగా ఎదగాలని కొనియాడారు. అనంతరం షాపు నిర్వాహకులు మాట్లాడుతూ.. జట్కా స్టోర్లలో తాజా చికెన్, మటన్ అందుబాటు లో ఉంటాయని తెలిపారు. శుద్ధత, తాజాదనం, హిందూ సంప్రదాయా లకు పూర్తిగా కట్టుబడి ఉండే నైతిక మాంసం అన్నారు. జట్కా చికెన్, మటన్ లో హిందూ సంప్రదాయాల ను గౌరవిస్తూ, అత్యుత్తమ నాణ్యత తో కూడిన మాంసాన్ని అందిస్తున్నం దుకు గర్వంగా భావిస్తున్నామని తెలిపారు. మేము అనుసరిస్తున్న జట్కా విధానం ద్వారా మాంసం త క్కువ బాధతో, సాంప్రదాయ పద్ధతి లో శుద్ధంగా సిద్ధం చేయబడుతుం దని వివరించారు. దసరా పండుగ సంద ర్భంగా ప్రత్యేక ఆఫర్లు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో చౌహాన్, రాంరె డ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.




శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం తూర్కయాంజల్ లో సోమవారం రోజున దేవి శరన్నవ రాత్రుల్లో ఎనిమిదవ రోజు సోమవారం సందర్భంగా ఓంకారేశ్వర స్వామికి పంచామృతాలతో అభిషేకం చేసి ప్రత్యేక అలంకరణతో ధూప దీప నైవేద్యాలతో పూజలు చేసినారు అలాగే శ్రీ మహా సరస్వతి దేవి అవతారం కావున అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేసి అలంకరణ చేసి ధూప దీప నైవేద్యాలతో పూజలు చేసినారు

**తూర్కయాంజల్ వెలుతురు సెప్టెంబర్ 29:**

## మంచాల సహకార సంఘం సమావేశం

**- రైతుల కృషితో సహకార సంఘంను బలోపేతం చేస్తాం**

**- వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి**



**మంచాల వెలుతురు సెప్టెంబర్ 29:**

మంచాల మండలం కేంద్రంలో వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో సర్వసభ సమావేశం జరిగింది ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి కొత్త రుణాలు పొందాలి అన్నారు గతంలో ఎల్ టి రుణాలు తీసుకున్న రైతులు చాలా వరకు రుణాలు తిరిగి చెల్లించలేదు అన్నారు వడ్డికి వడ్డీ పెరిగిన రైతులు మాత్రం ఎల్ టి రుణాలు మాత్రం చెల్లించడం లేదు ఇంకా ఆలస్యమైతే లీగల్ గా రైతులకు నోటీసులు పంపిస్తారన్నారు ఇప్పటికైనా రైతులు ఆలోచించి ఎల్ టి రుణాలు తీసుకున్న రైతులు రుణాలు చెల్లించి సహకార సంఘంనికి సహకరించాలన్నారు రాబోయే రోజుల్లో సహకార సంఘంనిమరింత అభివృద్ధి చేయడానికి, ఆరుట్ల గ్రామంలో సొసైటీ స్థలంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు అలాగే నోముల గ్రామంలో ఉన్న సొసైటీ స్థలంలో పాల సేకరణ కేంద్రం లేదా పెట్రోల్ బంక్ పై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అన్నారు సహకార సంఘం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాంఅని అన్నారు రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సహకార సంఘంపేతానికి కృషి చేయాలి అన్నారు. ఈ సర్వసభ సమావేశంలో ఇప్పటివరకు జరిగిన లావాదేవీలు రైతుల రుణమాఫీ వివిధ రుణాల గురించి రైతులకు పూర్తిగా వివరించారు పూర్తిస్థాయిలో రుణమాఫీ కానీ రైతులకు త్వరలో రుణమాఫీ అవుతుంది అని అన్నారు కానీ ఈకార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘ వైస్ చైర్మన్ బోద్రమోని యాదయ్య ముదిరాజ్, డైరెక్టర్లు జెనిగె వెంకటేష్ యాదవ్, వింజమూరి రాంరెడ్డి డి సత్యనారాయణ పంది రమేష్ సహకార బ్యాంక్ సిబ్బంది అచ్చన రమేష్, సంతోష్ లింగం శ్రీకాంత్ బుగ్గ రాములు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## కల్లుగీత వృత్తి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**- అయిలి వెంకన్న గౌడ్.**

**మొయినాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:**



తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తి అనేక సమస్యలతో కొట్టు మిట్టాడుతుందని,గీత వృత్తిపై లక్షలాది మంది ఆధారపడి జీవిస్తున్న ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్ సోమవారం మొయినాబాద్ లో సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ల శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన గౌడ్స్ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కల్లుగీత వృత్తి రక్షణకు,గౌడ సంక్షేమానికి ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెజార్టీ టి ఎఫ్ టి లైసెన్సు దారులు అనుమతి ఉంటే తక్షణమే కల్లుగీత సొసైటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చెట్ల మీదనుండి పడి మరణించిన,శాశ్వతవికలాంగులైన



వారికి పదిలక్షల ఎక్స్ గ్రేషియాను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా డబ్బులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత పాలసీలో కల్లులో 8.98% ఆల్కహాల్ ను కలుపుకునే అనుమతిని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. కేరళ ప్రభుత్వంఈ తీర్పును ప్రస్తుతం అమలు చేస్తున్నది. తెలంగాణ లో కేరళ కల్లుగీతపాలసీని అమలుచేసి మద్యంతో పోటీ పడలేని కల్లుగీత వృత్తిని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలలో టిఎఫ్టి కి లేదా కల్లుగీత సొసైటీలకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని అయిలి వెంకన్న గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశమోని శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యాక్షులు చేగూరి రామకృష్ణ గౌడ్ తదితర గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.. మా మీద కక్ష సాధింపు వద్దు..

**- మా సర్పంచుల బిల్లులు చెల్లించండి**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:**

సోమవారం రోజున హైదరాబాద్ సెక్రటేరియట్లో ముఖ్యమంత్రి సహాయ కార్యదర్శి కే వెంకటేశ్వరరావు కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖ అందజేసిన తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ లేఖ రాసి అందజేయడం జరిగింది 2019 నుంచి 24 వరకు గ్రామాభివృద్ధి చేసిన సర్పంచుల బిల్లులు చెల్లించడం కక్ష సాధింపు చేయవద్దు ఇప్పటికీ అనేకమంది సర్పంచులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్నారు ఇక మీరు ఎన్నికల షెడ్యూలు రిలీజ్ చేయడం మా బిల్లులు చెల్లించకుండా మరీ ఇబ్బందులు నెట్టేసిన పరిస్థితులు మా మీద కనబడుతున్నాయి ఈరోజు గ్రామపంచాయతీల కార్మికులకు కార్యదర్శులకు 104 కోట్లు రిలీజ్ చేశారు మంచిగా ఉన్నది కానీ మా సర్పంచులు మీకు ఏం పాపం చేశారు మా మీద ఈ కక్ష సాధింపు ఎందుకు మా కొంతమంది సర్పంచులు అప్పుల బాధతో ఈ దసరా పండగ కూడా చేసుకునే దూరమయ్యే పరిస్థితిలో ఉన్నారు మా మీద కక్ష అంటే పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ఉపయోగించినట్టే కనపడుతుంది ఇప్పటికైనా మీరు ఎన్నికలు నిర్వహించే లోపు మా బిల్లును చెల్లింపులో భరోసా కల్పించండి ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య కార్యదర్శి కేశ బోయిన మల్లయ్య మెడబోయిన గణేష్ ఫకీర బీరప్ప స్వప్న అంజయ్య గౌడ్ పూర్ణచంద్ర గౌడ్ అరవింద్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు

## అంబర్పేట పటేల్ నగర్ అన్నపూర్ణ కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**బషీర్బాగ్ వెలుతురు 29 సెప్టెంబర్ :**

అంబర్పేట పటేల్ నగర్ అన్నపూర్ణ కాలనీలో బతుకమ్మ వేడుకలు స్వాతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆటలాడుతూ పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలు గత 20 సంవత్సరాల నుండిసంబరాలు బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్నామని స్వాతి మరియు కల్పన తెలిపారు అండాలు భారతి సుమతి అంజలి బిందు హర్షిత అనూష పూర్ణిమ పాల్గొన్నారు



**బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న జాజుల వర్షిని గౌడ్**

# పిల్లల బంగారు భవిష్యత్తుకు రెండు పల్స్ పోలియో చుక్కలు

**- స్లమ్ ఏరియాల్లో ప్రత్యేకంగా దృష్టి సారించాలి.**

**- జిల్లాలో అక్టోబర్ 12వ తేది పల్స్ పోలియో కార్యక్రమం**

**- జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని**




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:**

0-5 సంవత్సరాల చిన్నారుల బంగారు భవిష్యత్తుకు తల్లి దండ్రుల బాధ్యత తీసుకుని, పల్స్ పోలియో చుక్కలను తప్పని సరిగా వేయించి, పోలియో నిర్మూలనకు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీస్) కదిరవన్ పలని పేర్కొన్నరు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అక్టోబర్ 12వ తేదిన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టవల్సిన ఏర్పాట్ల పై మెడికల్, విద్యా శాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యుత్ , తదితర శాఖలకు సంబంధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారితో కలిసి అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ 12వ తేదిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అనుబంధ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని అన్నారు. చిన్నారులకు తప్పని సరిగా పల్స్ పోలియో చుక్కలను వేయించాలని తెలిపారు. 12వ తేదిన బూతుల వద్ద మిస్ అయిన పిల్లల కోసం 13, 14, 15 వ తేదీలలో 5600 బృందాలు ఇంటి ఇంటికి తిరిగి చుక్కలు వేస్తారని అయన పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లాలో సుమారు 0-5 సంవత్సరాల వయస్సు గల 5,17,238 పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు దాదాపు 2800 బూతులు, 43 ట్రాన్సిట్ పాయింట్లు అలాగే 91 మొబైల్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పల్స్ పోలియో బూతులు పనిచేస్తాయని అన్నారు. అదే రోజున 164 హైరిస్క్ ఏరియాలలో బూతులు ఏర్పాటు చేయబడుతాయిన అన్నారు. ఇందుకు గాను సిబ్బంది మొత్తం 11,566, బూత్ సభ్యులు 11,200 విధులు నిర్వహిస్తారని అన్నారు. ఇటుక బట్టిల ప్రాంతాలు, బస్తీలు, తాత్కాలిక శిబిరాలు , మార్కె ట్లు, దేవాలయాలు, పార్కులు, జూ పార్క్ లాంటి రద్దీ ప్రాంతాల్లో 91 మొబైల్ బృందాలను ప్రత్యేకంగా బూతులు ఏర్పాటు చేసి 5 సంవత్సరాలు చిన్నారుల గుర్తించి టీకాలు వేయుటకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే బస్టాండ్లలో, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లలో ట్రాన్సిట్ బూతులు ఏర్పాటు 11వ తేది అర్ధరాత్రి నుండి 14వ తేది అర్ధరాత్రి వరకు నిరంతరంగా పనిచేస్తాయిని అన్నారు. ఈ బృహత్తర బృహత్తర కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు, విద్యాశాఖ, విద్యుత్, స్వచ్ఛంద సంస్థలు మెడికల్ విద్యార్థులు, ఆశా వర్కర్లు, ప్రభుత్వ శాఖ సిబ్బంది, మహిళా మండళ్లు వాలంటీర్లు పాల్గొనాలని సూచించారు. పల్స్ పోలియో పై విస్తృతి స్థాయిలో ప్రచారం గావించి, ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ఇందుకు గాను ప్రసార మాధ్యమాల ద్వారా, బూతుల వద్ద, బ్యానర్లు, అలాగే రేల్వే స్టేషన్లలో, బస్టాండ్లలో విరివిగా పబ్లిసిటి చేయాలని, అలాగే విద్యార్థులతో పల్స్ పోలియో ముందు రోజుల్లో ర్యాలీలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాల రోజుల్లో విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యతు తీసుకోవాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. రైల్వే స్టేషన్లలో , బస్టాండ్లలో బూతులు ఏర్పాటు తగిన వసతులు కల్పించాలని అన్నారు. పల్స్ పోలియో విజయవంతానికి సంబంధిత శాఖ అధికారుల, స్వచ్ఛంద సంస్థలు, అంగన్ వాడీ టీచర్లు, ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జె.వెంకటి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శ్రీధర్, ఐయంఎ అధ్యక్షులు ద్వారకనాథ్ రెడ్డి ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు భీమ్ రెడ్డి, %ంబతీజవఅశ్రీశ్రీఖఅవెవ% వైద్యాధికారి డాక్టర్ మురారి,జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు,సిపిఓ డాక్టర్. సురేందర్, పి. డి. అశోక్ చక్రవర్తి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ అధికారులు జి. ఆశన్న, కోటాజి, ప్రవీణ్, ఇలియాస్ అహ్మద్, జి.ఎం ఇండ్రస్టీస్ పవణ్ కుమార్, సికింద్రాబాద్ ఎస్హెచ్ ఓ గణేష్, మిలటరీ అధికారులు, జిహెచ్యంసి అధికారులు, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్, వైద్యాధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శివరామాలయం అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 29 :**
మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ శివరామ ఆలయములో దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.. సోమవారం అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సరస్వతి దేవి పూజలు నిర్వహించిన పెన్నులను విద్యార్థులకు అందజేశారు. పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, మొగుదాల నరసింహ, పెరుమాళ్ళ రాజీవ్,ఆలయ అర్చకులు శ్రీరామోజు మహేష్, బొల్లోజు శ్రీకాంత్ చారి,నాయకులు గురిజ రామచంద్రం,చాపల శ్రీను,గోసుకొండ లింగయ్య,సురిగి చలపతి,బోలుగురి నరసింహ,ఉప్పునూతల రమేష్, తిరుపాటి వెంకన్న,ఈదులకంటి కైలాసం, రెవెల్లి అంజయ్య, గ్రామ ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నకిరేకంటి రాము.

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 29**



గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామన్నపేట పట్టణానికి చెందిన నకిరేకంటి రాము ఎన్నిక కావడం జరిగింది. ఇటీవల భునగిరిలో జరిగిన జిల్లా మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికలం కావడం జరిగిందని, తన ఎన్నికలకు సహకరించిన రాష్ట్ర నాయకత్వం పాలడుగు భాస్కర్, పైళ్ల గణపతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో చేసే పోరాటాల్లో కార్మికులందరినీ మమేకం చేసి ఉద్యమిస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి కార్మికుల సమస్యల కోసం ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలని అన్నారు.

## చివరి రోజు ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**- పాలకీడు మండలం ముసి ఓడ్డు సింగారం గ్రామంలో ఉత్సహంగా పాల్గొన్న యువతులు, మహిళలు**



**సూర్యాపేట జిల్లా వెలుతురు సెప్టెంబర్ 29:**
మండల వ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన సంబురాలు ఈ రోజు చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగిస్తారు. సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం ముసి ఓడ్డు సింగారం గ్రామంలో ఇంటి ఇంటికి ఆడబిడ్డలు తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించి దాని చుట్టూ తిరుగుతు నర్తిస్తూ పాడుతూ ఆరాధించారు."బతుకమ్మ,బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో" అంటు సోమవారం సాయంత్రం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రకృతి అందాలను, పూల సౌందర్యాన్ని, స్త్రీశక్తి స్ఫూర్తిని కలిపిన ఈ పండుగలో మహిళలు సమిష్టిగా చేరి పూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టు తిరుగుతు నర్తిస్తూ, పాడుతూ ఆరాధిస్తారు. ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాకుండా సమాజంలోని ఐక్యత, సౌభ్రాతృత్వం, స్త్రీల గౌరవాన్ని ప్రతిబింబించే వేడుకగా నిలుస్తుంది. గ్రామస్థులు విజయ అనితా వర్షిణి భవాని పద్మ మంగమ్మ లక్ష్మమ్మ ఝాన్సీ పారిజాత ప్రమీల మణెమ్మ నాగలక్ష్మి దేవ కర్ణ మాధవి సాక్షి నందిని భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## జేపల్లిలో మనస్థాపంతో వ్యక్తి మృతి

**వెలుతురు, చారకొండ సెప్టెంబర్ 29 :**



చారకొండ మండలం జేపల్లి గ్రామానికి చెందిన వంకేశ్వరం వెంకటయ్య తండ్రి లక్ష్మయ్య (35) వృత్తి రీత్యా వ్యవ సాయదారుడు. సంవత్సరం క్రితం భార్య అనారోగ్యంతో మృతి చెందింది. గ్రామస్తు లు, కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచా రం మేరకు ఎస్సై శంషుద్దీన్ బృందం సం ఘటన స్థలానికి చేరుకొని, తండ్రి లక్ష్మ య్య ఇచ్చిన సమాచారం ప్రకారం సంవ త్సరం క్రితం కోడలు అలివేలు అనారో గ్యంతో మృతి చెందడంతో మా కుమా రుడు వంకేశ్వరం వెంకటయ్య మనస్థా పానికి గురై రాత్రి ఒంటరిగా ఉన్న సమ యంలో ఉరి వేసుకొని చనిపోయాడని, ఎవరి ఒత్తిడి వల్ల కాదని పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. పోలీసు లు కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## శిరసనగండ్ల గ్రామ పాలన అధికారిగా రాజు బాధ్యతల స్వీకరణ



**వెలుతురు, చారకొండ సెప్టెంబర్ 29 :**
గ్రామ పాలన అధికారి (జిపి ఓ) బాధ్యతల స్వీకరణలో భాగంగా ప్రభుత్వం మండలంలోని పలు గ్రా మపంచాయతీలకు అధికారులను నియమించింది. చారకొండ మండ లంలోని శిరసనగండ్ల గ్రామానికి నూ తన గ్రామపాలన అధికారిగా (%ఈ్రా ా%) ఎట్టి రాజు బాధ్యతలు స్వీకరిం చారు. ఆయన గతంలో చారకొండ మండలంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించారు. ప్రభు త్వం శిరసనగండ్లలో గ్రామ పాలన అధికారి నియమించడంతో సోమ వారం పదవి బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ అద్దంకి సునీత, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సురేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపా రు.

# మదర్ డైరీలో పాడి రైతులకు పెండింగ్ 20కోట్ల రూపాయల పాల బిల్లును వెంటనే విడుదల చేయాలి.

### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేకా అశోక్ రెడ్డి.

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 29**
మదర్ డైరీ పరిధిలో గత మూడు నెలల 15 రోజుల నుండి పెండింగ్ లో ఉన్న ఏడు బిల్లులు అయిన 20 కోట్ల రూపాయలను విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. విలేకరులకు ప్రకటన విడుదల చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి జిల్లా పరిధిలో 350 సంఘాలు, 20వేల మంది పాడి రైతులు, 24చిల్లింగ్ కేంద్రాలు కలవు గతంలో లక్షా 60 వేల లీటర్లు సేకరించే మదర్ డైరీ ఇప్పుడు కేవలం 50 వేల లీటర్లు మాత్రమే రోజుకు సగటున సేకరిస్తున్నది. ప్రతి 15 రోజులకు ఒకసారి



పాడి రైతులకు బిల్లులు అందించాల్సి ఉండగా ఇప్పటికీ మూడు నెలల అయినా కూడా చెల్లించకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యక్తుల దగ్గర వడ్డీలకు అప్పులు తెచ్చి అనేక ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. మదర్ డైరీ పాలకవర్గం అనాలోచిత విధానాల మూలంగా అనేకమంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని, 200 మంది ఉద్యోగస్తులు చేసే పనిని 500 మంది ఉద్యోగస్తులతో, చేయిస్తున్నారు. అదనంగా 300 మందికి కూర్చోబెట్టి అనవసరంగా జీతాలు ఇస్తున్నారు.నెలకు కోటి డెబ్బై లక్షల రూపాయల భారం రైతులపై మోపుతున్నారని అన్నారు. చేసినప్పులకు నెలకు 50 లక్షల రూపాయలు వడ్డీలే కడుతున్నారని. పాల సేకరణలో ప్రైవేటు అమూల్ డైరీ నెలకు 4లక్షలలీటర్లు సేకరిస్తూ జీతాలకు కేవలం 50లక్షల రూపాయలు మాత్రమే వెచ్చిస్తు లాభాల్లో నడుస్తుందాన్నారు. వెంటనే పాలకవర్గం అప్పులు,వడ్డీలు కట్టడం ఆపి పాడి రైతులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని అన్నారు.

# సిరిపురం చేనేత సహకార సంఘం 73 వ వార్షికోత్సవం



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 29**
51 ఎంక్వయిరీ పేరుతో పాలకవర్గాన్ని రద్దు చేయడం ద్వారా ఏడు సంవత్సరాలు సిరిపురం చేనేత సహకార సంఘం పూర్తిగా వెనుకబడిపోయిందని, దానికి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కృషి చేస్తున్నామని సిరిపురం చేనేత సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ అప్పం రామేశ్వరం అన్నారు. సోమవారం మండలంలోని సిరిపురం గ్రామంలోని సిరిపురం చేనేత సహకార సంఘం 73వ వార్షిక, 79 వ సాధారణ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలు బాగా నడవాలి అంటే చేనేత వృత్తిదారులకు పని కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. పారిశ్రామికులు ఆర్డర్ ఫామ్ ద్వారా పొందిన నూలు నువ్వు 45 రోజులలో వస్త్రంగా తయారు చేసి సంఘానికి అప్పజెప్పాలని ఆయన సూచించారు. తద్వారా వృత్తిదారులకు, చేనేత కార్మికులకు సకాలంలో డబ్బులు అందుతాయని, చేనేత సహకార సంఘం కూడా ఆర్థికంగా బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం టెస్కో ద్వారా సంఘాలలో ఉన్న వస్త్రాలను ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి డబ్బులు అందజేయాలని కోరారు. మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా నూతన డిజైన్లను రూపొందించి పారిశ్రామికులకు అందజేయాలని, విస్తృతమైన మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. చేనేత వృత్తిదారుల వ్యక్తిగత, సహకార సంఘాల రుణాలన్నిటిని మాఫీ చేయడానికి వెంటనే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చేనేతకు జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, చేనేతకు మాత్రమే జియో ట్యాగ్ వేయడం సరికాదని, దానిని కూడా రద్దు చేయాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ మహాసభలో చేనేత సీనియర్ నాయకులు పున్న రామలింగం, రాపోలు నరసింహ, రాపోలు వీరమోహన్, బడుగు రమేష్, పున్న వెంకటేశం, మిర్యాల భాస్కర్, రాపోలు స్వామి, డైరెక్టర్లు రాపోలు లక్ష్మమ్మ, జెల్ల లక్ష్మీనారాయణ, ఏలే నరసింహ, గుండు బాలరాజు, రాపోలు పాపయ్య, రాపోలు రమేష్, సంగిశెట్టి వెంకటమ్మ, నాయకుల అప్పం పెంటయ్య, జెల్ల శ్రీరాములు తదితరులు ఉన్నారు.

# గంగోరిగూడెం లో దుర్గామాతకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రత్యేక పూజలు

మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 29:
దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం యాదవ్ ఆకాంక్షించారు. సోమవారం మండల పరిధిలోని గంగోరి గూడెం శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ 8 వర్సికోత్సవం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు శ్రీ సరస్వతి దేవి అవతారంలో గల దుర్గామాత ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు పానుగంటి విజయ్ గ్రామస్థులు,భవాని స్వాములతో కలిసి ఎమ్మెల్సీ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కొంపల్లి సైదులు,గోపగాని దిలీప్, మర్రి మధు, వీరమల్ల



ఈశ్వరయ్య ,పానుగంటి నరసింహ ,గోపగోని భీమయ్య జనగాం నరసింహ ,గోపగోని సైదులు , యాస గోవర్ధన్ రెడ్డి ,పగిళ్ల స్వామి ,గోపగాని వెంకయ్య,ఈర్ల



కృష్ణయ్య,జనగాం శ్రీకాంత్ ,గోపగాని వెంకన్న,గోపగోని రమేష్, ఈర్ల బాలకృష్ణ ,జనగాంశివ, బొంతయోగి, బోల్లగిరిరాజు, తదితరులు పాల్గొన్నారు

## మునుగోడు మండల పెన్షనర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 29 :**
మునుగోడు మండల పెన్షనర్ల సంఘం నూతన కమిటీ సోమవారం ఎన్నుకోవడం జరిగింది..అధ్యక్షుడిగా కొండోజు పుల్లయ్య ,ప్రధాన కార్యదర్శిగా గాదరి శరణార్థి,కోశాధికారిగా నకిరేకంటి అంజయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం సీతారాములు, కే రంగారెడ్డి,అంజమ్మ, డీ సాయిలు,జీ యాదగిరిరెడ్డి,ఎన్ ఎల్లయ్య లు నూతన కమిటీలో ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికయిన వారికి శుభాకాంక్షలు తెలిపారు..నూతనంగా ఎన్నిక అయిన అధ్యక్షుడు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలపై



ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు..ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

### కొమాయిగూడం గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 29**



గౌడ సంఘంలో సద్దుల బతుకమ్మ వేడుకలు చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఆటల పాటలతో సంబరాలు చేసుకున్నారు. ఆడపడుచులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ రోజు బ్రతుకుపై ఆశ..

**- జాయింట్ సర్వేకు ఆదేశించిన కలెక్టర్.**
**- ఎట్టకేలకు ఆదివాసీల కష్టానికి ఫలితం.**
**- హర్షం వ్యక్తం చేసిన రామన్నగూడెం ఆదివాసీలు.**
**- ఎనిమిది రోజులుగా సాగిన ఆదివాసీల దీక్ష.**



**భద్రాద్రి కొత్తగూడెం వెలుతురు సెప్టెంబర్ 29:**
బతుకమ్మ పండుగ రోజు బతుకు పై ఆశ కలిగినట్లుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రామన్నగూడెం ఆదివాసి ప్రజలకు తీపి కబురు తెలిపారు. ఏళ్ల తరబడి పోరాటాలు చేస్తూ న్యాయం కోసం ఎదురుచూస్తున్న రామన్నగూడెం ఆదివాసీల కోరిక నెరవేరినట్లయింది. చాపల కాలం నుండి పట్టాలు కలిగి ఉన్న భూములను ఫారెస్ట్ అధికారులు రిజర్వ్ ఫారెస్ట్ లో కలుపుకొని వివాదం జరుగుతున్న నేపథ్యంలో ఆదివాసీలు సాగు భూమి కోసం పోరాటం చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మూడు సర్వే నెంబర్లలో జాయింట్ సర్వేకు ఆదేశాలిచ్చారు. దీంతో చిన్న పెద్ద ముసలి ముతక దాదాపు 200 మంది ఆదివాసీలు ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న దీక్షను విరమించారు. రామన్నగూడెం గ్రామ రెవిన్యూ సర్వే నెంబర్ :30,36,39 లలో ఉన్న రెవిన్యూ మరియు అటవీ భూముల మధ్య జాయింట్ సర్వే నిర్వహించడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయటంతో సోమవారం రాత్రి దీక్షను విరమించారు. ఏది ఏమైనా అకొంటుత దీక్షతో గత ఎనిమిది రోజులుగా దాదాపు 200 మంది రాత్రి పగలు ఎండ వాన తేడా లేకుండా చిన్న పెద్ద ముసలి ముతకతో నిరాహార దీక్ష చేసిన ఆదివాసీల ఐక్యతకు నిదర్శనమే కలెక్టర్ ఆదేశాలు అని చెప్పక తప్పదు. ఈసారైనా కలెక్టర్ ఆదేశాలు మంచి ఫలితాలను ఇచ్చి ఆదివాసీల కష్టాలు తొలగిపోతాయని ఆశిద్దాం.

### ఆరెగూడెంలో సద్దల బతుకమ్మ సంబరాలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 29**



కొమ్మాయిగూడెం (ఆరెగూడెం) గ్రామంలో సద్దల బతుకమ్మ, వేడుకలు చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఆటల పాటలతో సంబరాలు చేసుకున్నారు. ఆడపడుచులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి భజన మండలి ఆధ్వర్యంలో దుర్గమాత మండపం ఆవరణలో అన్నదాన కార్యక్రమం

**- ముఖ్యఅతిథిగా హాజరైన మంచాల సీఐ మధు**



**మంచాల వెలుతురు సెప్టెంబర్ 29:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఆరుట్ల దేవి దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేణుగోపాల భజన మండలి ఆధ్వర్యంలో దుర్గమాత వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంచాల పోలీస్ స్టేషన్ సిఐ మధు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అమ్మవారి ప్రసాదం స్వీకరించారు ఈసందర్భంగా సీఐ మధు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినాతో అన్నదానం కార్యక్రమం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈసందర్భంగా పిలవగానే వచ్చిన సీఐ మధు కు వేణుగోపాలస్వామి భజన మండలి సభ్యులుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ మొద్దు సికిందర్ రెడ్డి ఆరుట్ల మాజీ ఎంపీటీసీలు చీరాల రమేష్ కావలి శ్రీనివాస్ ముదిరాజ్ మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్ పెద్దలు గుడిమల్ల చంద్రయ్య ముదిరాజ్ మాధగోని జంగయ్యగౌడ్, అంతటి రాజుగౌడ్, మారగోని మాసయ్య గౌడ్, మార సురేష్, నూకం రాజు ముదిరాజ్, పున్న0 రాము చిదం జంగయ్య కొంగర వెంకట్ రెడ్డి మాంకు వినోద్, మాడపాకుల యాదయ్య వేణుగోపాలస్వామి భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా విజయదశమి పురస్కారాల ప్రదానం

**- ముఖ్య అతిథిగా హాజరై సత్కరించిన తెలంగాణ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూద నాచారి తదితరులు...**



**వెలుతురు, హైదరాబాద్ సెప్టెంబర్ 29 :**
వివిధ రంగాల్లో ప్రతిభ ఉన్న పలు వురి ప్రముఖులను గుర్తించి సత్క రించుకోవడం అభినందనీయమని తెలంగాణ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృ తిక శాఖ సహకారంతో సత్య సంగీ త ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో దస రా పండుగ పురస్కరించుకొని వివి ధ రంగాల ప్రముఖులకు విజయద శమి పురస్కారాల ప్రధానోత్సవ కా ర్యక్రమం త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధు సూదనాచారి హాజరై పలువురి ప్ర ముఖులను పురస్కారాలతో సత్క రించి ప్రసంగించారు. సత్కారాలు, పురస్కారాలు పొందడంలో సమా జంలో ఎంతో గుర్తింపుతో పాటు బా ధ్యతలు పెరుగుతోందని అన్నారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరిం చుకుని పలువురిని గుర్తించి పుర స్కారాలు ప్రదానం చేయడం సము చితంగా ఉందని కొనియాడారు. సత్య సంగీత ఇంటర్నేషనల్ వ్యవ స్థాపక అధ్యక్షులు ఓంకార్ రాజు, సంస్థ కార్యదర్శి శైలజ ఆధ్వ ర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్ గోపిశెట్టి ప్రమోద్, పలువురు ప్రముఖులు త దితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ గారు బీసీ బిల్ ఆమోదించకుండా బీసీ లకు అన్యాయం చేయడం సరికాదు.

**- బీసీ నేత లింగంగౌడ్ ఆగ్రహం**



**మిర్యాలగూడ వెలుతురు సెప్టెంబర్ 29:**
రిజర్వేషన్లపై సీలింగ్ ఎత్తివేస్తూ శాసనసభ,శాసనమండలి పంపిన పంచాయతీరాజ్ మున్సిపల్ చట్ట సవరణ బిల్లులను ఆమోదించకుండా తాత్సారం చేస్తూ బీసీలకు అన్యాయం చేయడం సరి కాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనీ కులగణన సర్వే ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు శాసనసభ,శాసన మండలిలో బిసి బిల్ పాస్ చేశారని,.కులగణన సర్వే ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా శాతం 56.33 కనుక కులగణన సర్వే నివేదికను దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్లు పెంచి బీసీలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ మహేష్ గౌడ్ పాల్గొన్నారు

## సరస్వతీ మాత రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చిన భవానీ మాత

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 29 :**



నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు మండలంలోని బెల్లాపూర్ గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పూజా కార్యక్రమాలు అర్చకులు శ్రవణ్ ఆద్వర్యంలో వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా రోహితులు శ్రవణ్ మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ఆరాధిస్తే సర్వ శుభాలు కలుగుతాయన్నారు. గోస్కే భషెట్టి పార్వతి, గోస్కే శ్రీనివాస్ రూప దంపతులు పూజలో పాల్గొన్నారు. కాగా భక్తులకు భవానీ మాత సరస్వతీ మాత రూపంలో దర్శనమిచ్చారు.అనంతరం భక్తులకు భవాని సేవా సమితి ద్వారా అన్నదానం కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సృష్టిని కాపాడే అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ...

*దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకలు - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.*



**కూకట్ పల్లి సెప్టెంబర్ 29 వెలుతురు:**
దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకలు అని అన్నారు. దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు ఉత్సవ కమిటీ ఆహ్వానాల మేరకు భువనేశ్వరి సమేత ద్వాదశ జోతిర్లింగల దేవాలయంలో పలు మండపాలలో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు అమ్మవారి తీర్ధ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో సత్యం శ్రీరంగం పాల్గొని ఆయన చేతులమీదుగా భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ నవరాత్రులు ఉపవాస దీక్షలు చేసినవారికి తప్ప కుండా మంచి జరుగుతుందని, ప్రపంచ మానవాళికి అందరికీ దైవ స్వరూపిణి అమ్మవారు అని అన్నారు. ఎక్కడైతే బోగముంటుందో అక్కడ మోక్షముండదు, ఎక్కడైతే మోక్షముంటుందో అక్కడ బోగముండదు కానీ అమ్మవారి భక్తులకు భోగ మోక్షాలు రెండు కలుగుతాయి అన్నారు. శక్తి స్వరూపిణి అయినా అమ్మవారి ఆరాధనతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధైర్యం పెరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ ల అధ్యక్షులు మధు గౌడ్, కృష్ణ రాజ్ పుత్, మహేష్, సప్పిడి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, ఈవో సతీష్, సుంకన్న, మస్తాన్ రెడ్డి, తిరుపతయ్య, రవి ముదిరాజ్, అంజిరెడ్డి, యూగేందర్, సత్యం యాదవ్, పవన్, జిబిన్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పూలను దేవతగా కొలిచే తెలంగాణ బతుకమ్మ పండగ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రపంచానికి వన్నె తెచ్చింది.



**తెలంగాణ అడిబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు**
**చుక్క. మహేశ్వరీ**
*డొమెస్టిక్ ఇంజనీర్*

మన్సూరాబాద్ బాలాజీ నగర్ విజయ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల్లో..







**టిచర్ షర్మిల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలంగాణ ప్రజలకు తెలియజేసినారు**

**మన్సూరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:**
తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి .. పసుపుతో గౌరమ్మను చేసి.. సద్దులతో.. ఆటపాటలతో.. తెలంగాణ ఆడబిడ్డలు ఆనందాలతో జరుపుకునే వైభవమే మన బతుకమ్మ పండుగ.. తెలంగాణ ఆడబిడ్డల అందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ బాలాజీ నగర్ విజయ రెడ్డి ఆధ్వర్యం లో షర్మిల, మహేశ్వరీ,,లత, లక్ష్మి,అన్న పూర్ణ, సరిత, రేణుక,విజయలక్ష్మి, బతుకమ్మ వేడుకల్లో. తదితరుల పాల్గొన్నారు.

## మతం మారినా ఎస్సీ ఎస్టీ వారికి ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ జారి చేయకూడదు

### పంజాల అశోక్ గౌడ్ బిజెపి మండల అధ్యక్షులు గజ్వేల్



**గజ్వేల్ వెలుతురు సెప్టెంబర్ 29:**
ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ హిందూ మతానికి సంబంధించిన ఎస్సీ ఎస్టీ కులం వారు క్రిస్టియన్ మతానికి మతమార్పిడి అయినవారికి ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ జారీ చేయడం వల్లన ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు విద్యా స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ప్రభుత్వ ఉద్యోగుల రిజర్వేషన్లు నిజమైన ఎస్సీ ఎస్టీ కులానికి చెందిన వారు ఈ రిజర్వేషన్లు దక్కడం లేదు క్రిస్టియన్ మతానికి మతమార్పిడి అయిన తర్వాత కూడా హిందూ మతానికి చెందిన ఎస్సీ ఎస్టీ కులం సర్టిఫికేట్ పొందుతున్నారు కావున మత మార్పిడి అయినవారికి ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ జారీ చేస్తే నిజమైన ఎస్సీ ఎస్టీ వారు నష్టపోతున్నారు కావున ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ కొరకు అప్లై చేస్తే పూర్తి విచారణ చేసిన తర్వాతే సర్టిఫికెట్ ఇవ్వగలరని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వాంజరి రాజు బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు మణే శేఖర్ మండల ప్రధానకార్యదర్శి ఇప్ప స్వామి మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మండల కార్యదర్శి చందు బిజెవైయం నాయకులు అనిల్ మండల నాయకులు గడ్డం నవీన్ మురారి లక్ష్మణ్ మహిపల్ మదు తదితరులు పాల్గొన్నారు

## ఎంఐఎం అధినేత ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి శుభాకాంక్షలు తెలిపాడు

**- ఖేడ్ ఎంఐఎం ఆధిక్షులు న్యాయవాది మోహీద్ పటేల్**



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 29 :**
హైదరాబాద్ ఎంఐఎం అధినేతగా 17 సంవత్సరాలు పూర్తి చేసుకున్న హైదరాబాద్ ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ గారికి, నారాయణఖేడ్ ఎంఐఎం ఆధిక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ హైదరాబాదులోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయం, దారుస్సలాం లో కలసి పుష్పగుచ్ఛం అందిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, అసదుద్దీన్ ఓవైసీ నాయకత్వంలో నారాయణఖేడ్‌లో ఎంఐఎం పార్టీని మరింత బలపరచడానికి కృషి చేస్తామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు.

## జెడ్పీటీసీ రిజర్వేషన్లలో ఎస్సీలకు తీవ్ర అన్యాయం

**- ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి...**

**- ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్....**

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రకటనపై బీఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ మాట్లాడుతూ, జహీరాబాద్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గంగా ఉన్నప్పటికీ, ఒక్క జెడ్పీటీసీ స్థానం కూడా ఎస్సీలకు కేటాయించకపోవడం తీవ్ర అన్యాయం అని పేర్కొన్నారు. ఈ రిజర్వేషన్ల విధానంతో ఎస్సీ నాయకులకు రాజకీయ ప్రాతినిధ్యం దక్కే అవకాశం నష్టపోయిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎస్సీ సామాజికవర్గానికి ఇది అవమానకరమైన నిర్ణయమని, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే తగిన మార్పులు చేసి ఎస్సీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే, ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరిని మార్చుకునే విధంగా ప్రజా ఉద్యమం ప్రారంభించవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, మాజీ సర్పంచ్ సంజీవ్ మధు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## చిల్కెపల్లిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:**





సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని చిల్కెపల్లి గ్రామంలో బతుకమ్మ పండుగను గ్రామస్థులు ఎంతో వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై, పూలతో అలంకరించిన బతుకమ్మలను గ్రామ వీధుల్లో మేళతాళాల నడుమ ఊరేగించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ శకుంతలమ్మ మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతి సాంప్రదాయంకు పట్టం కట్టే విధంగా బతుకమ్మ పండుగను చాలా ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఇదేవిదంగా మహిళలు అన్ని రంగాలలో విజయం సాదించాలని, శక్తిస్వరూపిణి దుర్గామాత యొక్క ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

# ఎంపీటీసీ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు,

**- జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియమావళి) అమలు,**

**- గూగుల్ మీట్ లో జిల్లా కలెక్టర్ జిల్లాఎన్నికల అధికారి రాహుల్ రాజ్**





**మెదక్ బ్యూరో సెప్టెంబర్ 29:**
స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం అధికారులకు గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, ప్రభుత్వ ఆదేశాలు నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు, జిల్లాలో ఎంపీటీసీ (190), జడ్పిటిసి(21) స్థానాలకు ఎన్నికల నిర్వహణ నిమిత్తం జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం ఆర్వోలు (26)లకు శిక్షణ పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంపీటీసీ(190) ఎన్నికల కోసం 91మంది ఆర్వోలను,91 మంది ఏఆర్వో లకు శిక్షణ పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంపిటిసి ,జడ్పిటిసి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసి ,(1052), ప్రభుత్వ గెజిట్ ప్రకారం రెండు దఫాలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. (492)గ్రామపంచాయతీలకు, (4220) పంచాయతీ వార్డులకు, సంబంధించిన సర్పంచ్ ఎన్నికలు జిల్లాలో మూడు దఫాలుగా నిర్వహించనున్నట్లు అందుకోసం (138) మంది ఆర్వోలు, అసిస్టెంట్ ఆర్వోలు (138) మందిని నియమించి, పోలింగ్ కేంద్రాలు (4220) ద్వారా ఎన్నికలు నిర్వహించడం కోసం సిద్ధంగా ఉన్నామని, ఎన్నికల నియమావళి అనుసరించి జిల్లా స్థాయి అధికారులు అందరిని నోడల్ అధికారులుగా నియమించి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నియమావళి పక్కగా అమలు చేయడం జరుగుతుందని అధికారులకు సూచించారు ఈ గూగుల్ మీట్ లోజిల్లా అధికారులు పాల్గొన్నారు

# జహీరాబాద్ లో వక్ఫ్ సవరణ చట్టం వ్యతిరేకంగా సలహా సమావేశం

**- అక్టోబర్ 3న దేశవ్యాప్తంగా నిరసనకు పిలుపు**



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:**
దేశవ్యాప్తంగా వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమానికి అనుసంధానంగా, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లోని పోలీస్ స్టేషన్ సమీపంలోని అదబీ హాల్ లో శనివారం జుహార్ నమాజు అనంతరం ఒక ముఖ్యమైన సలహా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో వివిధ మతాలు, మతపరమైన సంస్థలు, సామాజిక సంఘాలు, పత్రికా రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ, 2025 సెప్టెంబర్ 15న సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత కూడా, వక్ఫ్ సవరణ చట్టంలోని పలు విభాగాలు ఇంకా అమలులో ఉన్నాయని, ఇవి ముస్లిం సమాజం యొక్క మతపరమైన, రాజ్యాంగబద్ధ హక్కులకు ప్రమాదకరమని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే అక్టోబర్ 3న ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (AIMPLB) పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమం రెండవ దశలో జరగనుంది. అందులో భాగంగా జహీరాబాద్ మరియు పరిసర మండలాలు – కోహీర్, ఝురాసంగం, మొగడంపల్లి, న్యాలకల్ లలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పూర్తి వ్యాపార బంద్ కొనసాగనుంది. ప్రజాసౌకర్యం దృష్ట్యా ఆసుపత్రులు మరియు మెడికల్ షాపులకు మినహాయింపు ఇవ్వబడింది. 'వక్ఫ్ రక్షించు – రాజ్యాంగాన్ని రక్షించు ఉద్యమం' కన్వీనర్ మాట్లాడుతూ, ఈ నిరసన కేవలం బంద్ కాకుండా, ముస్లిం సమాజం యొక్క ఐక్యత, బాధ్యత, చైతన్యం మరియు హక్కుల పట్ల చురుకుదనాన్ని ప్రతిబింబించే కార్యక్రమంగా ఉండబోతుందని తెలిపారు. ఈ సమావేశంలో సమావేశంలో ముఫ్తీ అబ్దుసబూర్ కాసిమీ, మౌలానా అబ్దుల్ ముజీబ్ కాసిమీ, ముఫ్తీ నజీర్ అహ్మద్ హుస్సామీ, అయూబ్ (MPJ), యూసుఫ్ (ముస్లిం యాక్షన్ కమిటీ), మొయిజ్ (ముస్లిం యాక్షన్ కమిటీ), ఇజాజ్ (పత్రికా ప్రతినిధి), మహబూబ్ ఘౌరీ (పత్రికా ప్రతినిధి), అబ్దుల్ మజీద్ (ఈద్గా కమిటీ అధ్యక్షుడు), హాఫిజ్ అక్బర్, అబ్దుల్ ఖదీర్ (జమియతుల్ ఉలమా), అడ్వొకేట్ సమీర్, అబ్దుల్ వహీద్, మౌలానా కమాన్ పట్టేవాలే, ముహమ్మద్, ముఫ్తీ మొయిన్ , ముఫ్తీ సిరాజ్, ముఫ్తీ అబ్దుల్ వాసిః, మౌలానా అబ్దుల్ ఘనీ, ఐయూబ్ సహారా, వసీం (PT), అలీ, డా. నసీర్ సగ్రోహీ, అలీం (జిమ్), ఖదర్ ఖాన్, అయూబ్ ఖాన్, వసీం (పేపర్ షాప్), తదితరులు పాల్గొన్నారు.ం

## జహీరాబాద్‌లో నవరాత్రుల ఉత్సవాలకు భక్తుల నుంచి విశేష స్పందన

**- భక్తులను ఆకట్టుకొన్న శ్రీ సరస్వతీ దేవిగా అమ్మవారి అలంకారం...**


**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో నవరాత్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహపూరితంగా కొనసాగుతున్నాయి. ఎక్కెలి హిందూ ఉత్సవ సమితి – భవాని దీక్ష మండలి ఆధ్వర్యంలో డీసీఎంఎస్ కాంప్లెక్స్ ఆవరణలో జరుగుతున్న ఈ ఉత్సవాలు ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, పారాయణాలు, హోమాలు, శోభాయాత్రలతో భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఉత్సవాల 8వ రోజు అమ్మవారు శ్రీ సరస్వతి దేవిగా అలంకరించబడి భక్తులకు దర్శనమిచ్చారు. విద్యాదాయిని సరస్వతీ మాతను దర్శించుకునేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రాంగణం జప, హోమ నాదాలతో మారుమోగింది. భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. పూలతో, విద్యాసంబంధిత వస్తువులతో అమ్మవారి అలంకారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. మిగిలిన రోజుల్లోనూ వివిధ ఆలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారని నిర్వాహకులు తెలిపారు.

# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎం హరిత

**- శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు**



**రాజన్న సిరిసిల్ల వెలుతురు సెప్టెంబర్ 29:**
రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా ఎం హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్ లో కలెక్టర్ ఎం హరిత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఏఓ రాంరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాగులు, మురికి కాలువల కబ్జాలను తక్షణమే తొలగించాలి


## పి రాములు నేత, జాగో తెలంగాణ వ్యవస్థాపకులు...



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో సహజ వాగులు, మురికి కాలువలు తీవ్రంగా కబ్జాకు గురవుతున్నాయని, ఈ కబ్జాల వల్ల ప్రజలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని జాగో తెలంగాణ వ్యవస్థాపకులు పి. రాములు నేత అన్నారు. ఈ సందర్భంగా వారు వారికీ జాగో తెలంగాణ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్, మాదినం శివప్రసాద్, ప్యార్ల దశర, అరవింద్ లతో కలిసి సోమవారం మీడియాతో మాట్లాడుతూ... పట్టణంలోని పలు ప్రాంతాలలో వర్షపు నీరు, మురికి నీరు పోవాల్సిన వాగులు మరియు కాలువలు అక్రమంగా కబ్జా చేయబడ్డాయని, కొంతమంది వ్యాపారులు ఈ వాగులపై క్రమశిక్షణలేని కమర్షియల్ కాంప్లెక్సులు నిర్మించి అద్దెకు ఇచ్చేస్తున్నారని చెప్పారు. ఎన్జీవోస్ కాలనీ నుండి మోహన్ థియేటర్ పక్కనుండి శ్రీనగర్ కాలనీ మీదుగా వెళ్లే వాగు, అలాగే శివాలయం నుండి బాగా రెడ్డిపల్లి, రాచన్నపేట్, ఆర్య నగర్, అంగడి బజార్ ప్రాంతాల నుంచి వెళ్లే వాగులు పూర్తిగా మురికితో నిండి, కబ్జా చేయబడి, వర్షపు నీరు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దీనివల్ల మంచినీటి బోర్లు, పైపులైన్‌లలో మురికి కలిసిపోతుందని, ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో పాటు నగరంలో ఎలాంటి అనుమతులు లేని మినరల్ వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పెరిగి ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో త్వరలో రానున్న దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి, రంజాన్ పండుగలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యంగా దసరా పండుగ సందర్భంగా భవానిమాత ఆలయం – శివాలయం మధ్య వెళ్తున్న భక్తులకు రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతంలో తీవ్రమైన నీటి నిల్వ సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. నాలుగు రోజులుగా అండర్ బ్రిడ్జ్ నిండుకుండలా నీటితో నిండిపోయి, ప్రజా రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోందని చెప్పారు. జహీరాబాద్ పురపాలక సంఘం, ఇరిగేషన్ శాఖ, నీటిపారుదల అధికారులు ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే స్పందించి కబ్జా చేసిన వాగులను, మురికి కాలువలను పూర్తిగా శుభ్రపరిచి, స్వేచ్ఛగా నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జహీరాబాద్ ప్రజల తరఫున, జాగో తెలంగాణ సంస్థ తరఫున తగిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# రాష్ట్రంలో రెండు దఫాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి, 3 దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు

**- రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని**






**మెదక్ బ్యూరో వెలుతురుసిద్దిపేట 29 సెప్టెంబర్ 2025:**
స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అనుసరిస్తూ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహణపై పిఓలు, ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి,వివిఎస్టీ, ఎంసిసి టీములను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంపిటిసి, జడ్పిటిసి, వార్డు సభ్యులు, సర్పంచి ఎన్నికలు నిర్వహణకు సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు. బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మరమ్మత్తు చేయించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాలని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యం, డబ్బు లేదా బహుమతుల తదితర కార్యక్రమాలు ద్వారా ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఏర్పాట్లను వేగవంతం చేయడంతో పాటు, అవసరమైన సిబ్బంది, భద్రతా బలగాల సమన్వయం మరియు ఐటీ ఆధారిత పర్యవేక్షణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న జిల్లాలలో బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి తనికీలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలపై నిఘా పెంచాలని పర్యవేక్షణకు, ఫ్లైయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ఎంపిడిఓలకు, తహసీల్దార్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు, కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ జిల్లాలో 26 జెడ్పిటిసి స్థానాలు, 230 ఎంపీటీసీ స్థానాలు, 508 సర్పంచ్ స్థానాలు ఉన్నాయని అన్నారు. 2 ఫేజ్ లలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలను, 3 ఫేజ్ లలో నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని స్థాయిల ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే రెండు విడుదలుగా శిక్షణ ఇవ్వడం జరిగిందని, జిల్లా స్థాయి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలను ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించామని జిల్లాలో ఎన్నికల నిబంధనల ఉల్లంఘన జరగకుండా ప్రణాళిక బద్ధంగా జెడ్పిటిసి ఎంపిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలను జిల్లాలో సాఫీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, జెడ్పి సీఈవో రమేష్, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- కలెక్టర్ పి. ప్రావీణ్య**

**- ఎంసీసీ కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాలి.**

**- ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 8125352721**



**సంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 29:**
జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ, శాంతియుత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని అన్నారు ఈ నేపథ్యంలో నేటి నుంచే ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసీసీ) అమల్లోకి వస్తుందని, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, రెవెన్యూ, ఎక్సైజ్, పంచాయతీ రాజ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లలో తగిన వసతులు కల్పించేందుకు సంబంధిత అధికారులు ముందుగానే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎంపీపీలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు స్థానిక స్థాయిలో ఎంసీసీ అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నియమావళి ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమయానికి ఎన్నికల సామగ్రి, సిబ్బంది, రవాణా తదితర ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా భద్రతా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో స్థానిక ఎన్నికల సమాచారం కోసం తెలుసు కోవడానికి సంగారెడ్డి జిల్లా పరిషత్ లో ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 8125352721 ను ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికలకు సంబంధించిన ఎటువంటి సమస్యలు, సందేహాలు, ఫిర్యాదులు ఉన్నా ఈ హెల్ప్ లైన్ ద్వారా వెంటనే సమాచారం తెలుసుకోవచ్చానని అన్నారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ ,జడ్పీసీఈఓ జానకి రెడ్డి ,అదనపు జడ్పీసీఈఓ స్వప్న ,డి పి ఓ సాయిబాబా, జిల్లా స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

## స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం

**- రాంచందర్‌రావు**

**హైదరాబాద్, సెప్టెంబర్29( వెలుతురు):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆలస్యమైనా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రపతి, గవర్నర్‌ల పేరిట కాలయాపన చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి కలిగిందని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం మీద ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురువేస్తామని ధీమా వ్యక్తం చేశారు రాంచందర్ రావు తమ గెలుపునకు స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం కాబోతున్నాయని ఉద్ఘాటించారు. తమకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. తాను స్వయంగా ఇప్పటివరకు 23 జిల్లాల్లో యాత్రలు చేశానని తెలిపారు. ఇంకో నాలుగు జిల్లాల్లో యాత్ర చేయాల్సి ఉందని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను తామే గెలువబోతున్నామని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం....

**తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి.**

**తిమ్మాపూర్ వెలుతురు సెప్టెంబర్ 29:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా సోమవారం కొత్తపల్లిలో ఆశావహులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతీ గ్రామం నుండి బీజేపీ కి ఓట్లు సాధించిన విషయం కార్యకర్తలు మర్చిపోవద్దని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి అభివృద్ధి పనులపై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించి గెలిచే దిశగా వాడుకోవాలని సూచించారు. అధికారం లోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రశ్నించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత పాలన పై ప్రజలకు వివరించాలని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, అధికార ప్రతినిధి రాజు గౌడ్, కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,కిసాన్ మోర్చా నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,మధుకర్ రెడ్డి,వేల్పుల ఓదయ్య, భూంరెడ్డి,మహేందర్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,దిలీప్,కుంభం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సుగుణాకర్, కోతి రాజు, దేవేందర్ రెడ్డి, కాల్వ మల్లేశం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



**వైద్య విద్యార్థిని కి సన్మానం చేసిన బీజేపీ నాయకులు...**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ గ్రామానికి చెందిన ఇనుకొండ స్వప్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో %వీదీదీూ% సీటు సాధించిన సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి నేత్రుత్వం లో నాయకులు సోమవారం సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఇతర రాష్ట్రాలలో సంచార జీవనం చేస్తూ కుటుంబాలను పోషించుకునే బేడ బుడిగె జంగం కులానికి చెందినటువంటి ఇనుకొండ రమేష్ –రాజేశ్వరి దంపతుల కూతురు మొదటి ప్రయత్నం లోనే వైద్య విద్య లో సీటు సాధించడం పై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సీటు సాధించడం లో తల్లిదండ్రుల కృషి ఉందని అందుకే ప్రతీ తల్లిదండ్రులు బిడ్డల యొక్క అభివృద్ధి విషయం లో పట్టించుకోవాలని సూచించారు. వైద్య విద్య లో సీటు సాధించడం లో తనకు వెన్నంటి ఉండి సహకరించిన తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులకు పాదాభివందనం చేస్తున్నట్లు స్వప్న తెలిపారు. తనకు అభినందనలు తెలిపిన గ్రామస్తులకు భవిష్యత్ లో అండగా ఉంటానని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు రేగూరి సుగుణాకర్,వేల్పుల ఓదయ్య,ఎడ్ల భూంరెడ్డి, కోతి రాజు, కిన్నెర ముత్తిలింగం,ఇనుకొండ విట్టల్,కుటుంబ సభ్యులు ఇనుకొండ సంపత్, ఇనుకొండ నరేష్, రాజు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కూకట్ పల్లిలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు...



ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్స్ విల్లాస్ లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు....



విదేశీ పూలతో పేర్చిన భారీ బతుకమ్మ....


**కూకట్ పల్లి సెప్టెంబర్ 29 వెలుతురు:** బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ కూకట్ పల్లి ప్రాంతం మార్మోగింది. సోమవారం తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను (చివరి రోజు సద్దుల బతుకమ్మ) మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఒక్కేసి.. పువ్వేసి.. చందమామ.. ఒక్క జాములాయే చందమామ.. రామ రామరామ ఉయ్యాలో... రామనే శ్రీ రామ ఉయ్యాలో అంటూ మహిళల పాటలతో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో వేలాదిగా తరలివచ్చిన మహిళలు అటలు ఆడుతూ బతుకమ్మలు ఆడారు. చిన్నారులు, మహిళల కోలాటాల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కూకట్ పల్లిలోని హనుమాన్ చౌరస్తా వద్ద బతుకమ్మలను భారీ ఎత్తున చేర్చి మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ చప్పట్లతో ఆకట్టుకున్నారు. అనంతరం యువతులు దాండియా ఆటలతో చిందులు వేస్తూ బతుకమ్మ ప్రాంగణాన్ని హోరెత్తించారు. వేలాది మంది మహిళలు ఐడియల్ చెరువు కట్టపై ఆటపాటలతో హోరెత్తించారు. ఈ సంబరాల్లో నియోజకవర్గ నుంచి వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బతుకమ్మల ముందు మహిళలు దాండియా నాట్యాలతో ఆడుతూ పాడుతూ అలరించారు. చివరకు బతుకమ్మలను చెరువులు, నదులతో పాటు బతుకమ్మ ఘాట్లలో నిమజ్జనం చేసి వెళ్లిరా గౌరమ్మను సాగనంపారు. ఆ తర్వాత మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.




రామాలయం గుడి వద్ద ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో బతుకమ్మలతో మహిళలు...



భారీ బతుకమ్మతో కురుమయ్య గారి కొండలరావు, తిలోత్తమ, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, ధరణి, అశ్రిత్ రావు, అక్షిత రావు, అక్షర రావు



భారీ బతుకమ్మతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, యామిని, తన్వి....



బతుకమ్మలతో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు కుటుంబ సభ్యులు..



భారీ బతుకమ్మతో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, మహిళలు....



బతుకమ్మతో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కుటుంబ సభ్యులు...



## గజ్వేల్ నియోజకవర్గం కాలాకల్ గ్రామంలో 8 ఫీట్ల భారీ సద్దుల బతుకమ్మ

**- గజ్వేల్ నియోజకవర్గంలో 8 ఫీట్ల భారీ సద్దుల బతుకమ్మ**

**- ఎన్నో కష్టాలు ఎదురైనా 8 ఫీట్ల బతుకమ్మ నిర్మాణం జగ్గా రమ్య ప్రభాకర్ గౌడ్**





**మనోహరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:**
మనోహరాబాద్ మండలం, కాలాకల్ గ్రామంలో ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా ప్రత్యేకంగా పేర్చే 8 ఫీట్ల భారీ సద్దుల బతుకమ్మ ఈ ఏడాదీ ఎంతో అద్భుతంగా అలరించింది. తెలంగాణ ఉద్యమం కాలం నుండే ఈ బతుకమ్మను ఏర్పాటు చేసే పద్ధతి కొనసాగుతోందని, ఎన్నో కష్టాలు, ఒడిదుడుకులు ఎదురైనా గత వారం రోజులుగా కృషి చేసి బతుకమ్మను రూపొందించామని జగ్గా రమ్య ప్రభాకర్ గౌడ్ దంపతులు తెలిపారు. "బతుకమ్మ ఏర్పాటు చేయడం వెనుక ఉన్న ఉద్దేశ్యం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడమే. సద్దుల బతుకమ్మను 8 ఫీట్ల ఎత్తులో తయారు చేయడం చాలా కష్టమైన పని అయినా, కష్ట తో సాధ్యమైంది" అని వారు మీడియాతో పేర్కొన్నారు. గ్రామంలో ఈ బతుకమ్మను చూడటానికి ప్రజలు తరలి వస్తూ, బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ పండుగ వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు.

## తన స్టాప్ వచ్చిసింది..ప్రయాణం కొనసాగుతుంది

**- చివరి రోజు బస్‌ఉలో ప్రయాణం...సజ్జన్నార్ ఆసక్తికర ట్వీట్**

హైదరాబాద్,సెప్టెంబర్29(వెలుతురు:
తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ పదవి నుంచి హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా బదిలీ కావడంపై వీసీ సజ్జనార్ భావోద్వేగానికి లోనవుతూ తన 'ఎక్స్' ఖాతాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. తన స్టాప్ వచ్చేసిందని.. బస్సు దిగి కొత్త మార్గం వైపు అడుగులేసే సమయం వచ్చిందని ఆయన పోస్ట్ చేశారు. ప్రయాణాలు ముగుస్తుంటాయని, ప్రయాణికులు దిగిపోతుంటారని.. కానీ రోడ్డు మాత్రం ఎప్పటికీ అలానే ముందుకు సాగుతుందని సజ్జనార్ ట్వీట్ చేశారు. బస్ పార్క్ చేసి.. సరికొత్త సవాల్ వైపు దూసుకెళ్లాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. టీజీఎస్‌ఆర్టీసీకి లైఫ్ లైన్ అయిన ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థతో, ఉద్యోగులతో ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని ఆర్టీసీ ఎండీ సజ్జనర్ అన్నారు. నాలుగేళ్ల పాటు ఎండీగా పని చేశానని.. ఈ సమయంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఆర్టీసీ ఎండీ నుంచి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బదిలీ అవుతున్న క్రమంలో.. ఆర్టీసీ అధికారులు బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళా భవన్‌లో వీడ్కోలు సభ నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేశానని సజ్జనర్ అన్నారు. ఉద్యోగులపై దాడులు జరిగినప్పుడు, కఠినంగా వ్యవహరించమని పేర్కొన్నారు. సినీ నటుడు అల్లు అర్జున్ నటించిన ఓ యాడ్‌లో ఆర్టీసీ సంస్థను ప్రతిష్టను దిగజారిన విషయంలో లీగల్ నోటీసులు పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నాలుగేళ్ళ సమయంలో ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో సహాయ సహకారాలు అందించిన ఉద్యోగులకు సజ్జనర్ ధన్యవాదాలు తెలిపారు. టీజీఎస్‌ఆర్టీసీ ఎండీగా తన చివరి రోజున వీసీ సజ్జనార్ ప్రజా రవాణాపై తన అనుబంధాన్ని వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. సాధారణ ప్రయాణికుడిలా లక్డీకాపుల్ – టెలిఫోన్ భవన్ బస్టాండ్ నుంచి బస్‌భవన్ వరకు బస్సులో ప్రయాణించారు. యూపీఐ పేమెంట్ చేసి కండక్టర్ వద్ద సొంత ఖర్చుతో టికెట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో ముచ్చటించారు. వీసీ సజ్జనార్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బదిలీపై వెళుతున్న సంగతి తెలిసిందే.




## పార్టీ ఏర్పాటుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

**- లండన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు**

**అండన్,సెప్టెంబర్29( వెలుతురు):**
పార్టీ ఏర్పాటుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. లండన్‌లోని తెలంగాణ ప్రవాసులతో కవిత ముఖాముఖి మాట్లాడారు. 20 ఏళ్లు భారత రాష్ట్ర సమితి కోసం కష్టపడ్డాను. కొందరిలో స్వార్థం పురుడుపోసుకుంది. వారివల్ల కోట్లాది మంది బాధపడొద్దన్నదే నా తపన. పార్టీలో చీలికలు రావొద్దని ఎంత ఇబ్బందైనా తట్టుకొని నిలబడ్డాను. పార్టీలో చాలా అవమానాలు ఎదురయ్యాయి. నా ఓటమి మొదలు అసెంబ్లీ ఎన్నికల్లో భారాస ఓటమి వరకు ఎన్నో కుట్రలు జరిగాయి. తప్పనిసరి పరిస్థితుల్లోనే ఇప్పుడు మాట్లాడాల్సి వచ్చిందని అన్నారు. తెలంగాణ జాగృతిని దేశానికి రోల్ మోడల్‌గా నిలపాలన్నదే సంకల్పమని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం జాగృతి పనిచేస్తుందన్నారు. అవసరం, సందర్భం వచ్చినప్పుడు ప్రజలు కోరుకుంటే పార్టీ పెడతాం. ప్రజల జీవితాల్లో మార్పులు తేవడంపై స్పష్టమైన ఆలోచన ఉంది. తప్పనిసరిగా నాకు అవకాశం వస్తుంది. ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల సమయం ఉంది. అప్పటి వరకు ఎలాంటి మార్పులు వస్తాయో చూడాలి. నా వెనక ఏ జాతీయ పార్టీ లేదు.. జాతీయ పార్టీల్లో చేరే ఉద్దేశం కూడా లేదు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే పడవ. అభివృద్ధి పథంలో సాగుతున్న తెలంగాణను భ్రష్టు పట్టిస్తోంది. భాజపా డీఎన్‌ఏ నాకు సరిపడదన్నారు. విషయం ప్రజల్లోకి వచ్చిన తర్వాత వాటిపై స్పందించకపోతే తప్పవుతుంది. అందుకే మాట్లాడాల్సి వచ్చింది. పార్టీ నన్ను వద్దనుకుంది కాబట్టే.. పార్టీ ఇచ్చిన పదవిని వద్దనుకున్నాను. నిర్ణీత నమూనాలో రాజీనామా చేశాను. ఛైర్మన్ ఎందుకు ఆమోదించడం లేదో తెలియదు. నేను ఈ పరిస్థితికి రావడానికి అవతలి వాళ్లే కారణం. కష్టమవుతుందని తెలిసినా.. కేసీఆర్ బిడ్డగా ధైర్యంగా పంథాను ఎంచుకుంటాను. జైలు జీవితం నాలో అనేక మార్పులు తీసుకొచ్చింది. సమూలంగా మార్చేసింది. నిజమైన మార్పు కోసం తెలంగాణ ఉద్యమకారులు ఒక్కటై పని చేయాలని కవిత అన్నారు. ఇదిలావుంటే తెలంగాణ పూల సింగిడి బతుకమ్మ పండుగ ఎల్లలు దాటింది. తెలంగాణలోనే కాకుండా పలు దేశాల్లోనూ బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు తెలుగువారు. వివిధ పనిల నిమిత్తం విదేశాల్లో ఉంటున్నప్పటికీ మూలాలు మర్చిపోకుండా తెలంగాణ సంస్కృతి, వైభవాన్ని చాటుతూ కెనడా, అమెరికా, ఖతర్, యూఏఈ, యూకే వంటి దేశాల్లోని తెలుగు ప్రజలు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది లండన్‌లో కన్నుల పండుగగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. లూటన్ సిటీలో ఉంటున్న తెలుగు ప్రజలు లూటన్ తెలుగు అసోసియేషన్ (ఎల్‌టీఏ) ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చిన ఆటపాటలతో మహిళలు సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతూ, పూలను పూజిస్తూ, గౌరమ్మను ఆరాధించారు ఆడబిడ్డలు. ఈ సందర్భంగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. బతుకమ్మలను పేర్చినవారందరికీ అసోసియేషన్ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. ఎంతో ఆనందభరితంగా సాగిన ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.

# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

**- సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ**

**- ప్రభుత్వంపై బిఆర్‌ఎస్ బురద జల్లుతూ విమర్శలు**

**- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**



హైదరాబాద్,సెప్టెంబర్29( వెలుతురు:
బీఆర్‌ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు. బీఆర్‌ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్‌ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 1.05 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం, బహిరంగ మార్కెట్లో 56 రూపాయలు కిలో ధర పలుకుతున్న సన్నబియ్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏటా 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసి ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నాం అన్నారు.

# సద్దుల బతుకమ్మ వేడుకలు

## పల్లెలతో సహా పట్టణాల్లో ఆనందోత్సాహం



**హైదరాబాద్,సెప్టెంబర్29( వెలుతురు):**
సద్దులబతుకమ్మపై తెలంగాణ అంతటా గందరగోళం ఏర్పడింది. ఏ రోజు జరుపుకోవాలన్న సందిగ్ధత ఏర్పాడింది. చివరకు 9 రోజులు అయితే సోమవారం, గౌరమ్మను పంపించే వ్యవహారంతో సంబంధం లేకుండా మంగళవారం, మధ్యే మార్గంగా కొన్నిచోట్ల బుధవారం జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ యేడు ఒక్కోచోట ఒక్కోరోజు సద్దుల బతుకమ్మ నిర్వహించడం గమనార్హం. మొత్తంగా తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వరదలు ముంచెత్తడడంతో హైదరాబాద్ తదిర ప్రాంతాల్లో బతుకమ్మ కళ తప్పింది. ఊరూవాడా వారం రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగాల్సి ఉన్నా వర్షాల భయంభయంగా ఆడపడచులు బతుకమ్మను ఆడిపాడారు. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడాల్సి ఉన్నా ఎక్కడా పెద్దగా సందడి కానరాలేదు. గతంలో సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యేయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించేవారు. సిద్దిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాడ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను వేడుకగా జరుపుకుంటారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే. ఇలా తొమ్మిది రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచు కుంటారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతుకమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపుతారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి– అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి– జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది. అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగించారు. తొమ్మిది రోజులూ గౌరీదేవి పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహించడం సద్దుల బతుకమ్మ ప్రత్యేకత.

## ఆస్తులను అమ్మేందుకు అనుమతి ఇవ్వాలని

### సుప్రీంకోర్టును ఆశ్రయించిన సహారా




**న్యూఢిల్లీ, సెప్టెంబర్29( వెలుతురు):**
సహారా గ్రూప్ కంపెనీల కంపెనీ పాలసీ మేకర్స్ ఈ గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు అనుమతి కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మహారాష్ట్రలోని అంబీ వ్యాలీ, లక్నోలోని షహారా సిటీతో సహ వివిధ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించడానికి అనుమతి కోరుతూ సహారా ఇండియా కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై అక్టోబర్ 14న విచారణ జరిగే అవకాశం ఉన్నది. న్యాయవాది గౌతమ్ అవస్థి దాఖలు ఈ పిటిషన్ దాఖలు చేశారు. సెప్టెంబర్ 6 నాటి టర్మ్ షీట్‌లో పేర్కొన్న నిబంధనలు, షరతులపై గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు అత్యున్నత న్యాయస్థానం అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది సహారా గ్రూప్. పెండింగ్‌లో ఉన్న సహారా గ్రూప్ కేసుల్లో దాఖలు చేసిన మధ్యంతర దరఖాస్తులో కోర్టు ఎప్పటికప్పుడు జారీ చేసిన వివిధ ఆదేశాలకు అనుగుణంగా.. అనుమతి పొందిన తర్వాత ఎస్ఐసీసీఎల్, సహారా గ్రూప్ కొన్ని చరాస్తులు, స్థిరాస్తుల అమ్మకాలను చాలా కష్టంతో చేయగలిగాయని తెలిపింది. ఈ నిధులను సెబీ–సహారా రీఫండ్ ఖాతాలో జమ చేశారు. మొత్తం రూ. 24,030 కోట్ల ప్రిన్సిపల్ మొత్తంలో సహారా గ్రూప్ తన చరాస్తులు, స్థిర ఆస్తుల అమ్మకం, లిక్విడేషన్ ద్వారా సుమారు రూ. 16వేల కోట్లు సేకరించి, సెబీ–సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసింది అని తెలిపింది. ఎస్టేట్ బ్రోకరేజ్ కంపెనీల సేవలను ఉపయోగించినప్పటికీ సహారా గ్రూప్ ఆస్తులను లిక్విడేట్ చేయడం, విక్రయించడంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) అసమర్థతను ఎత్తి చూపుతూ.. సెబీ–సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసిన మొత్తాన్ని చాలా కష్టంతో, దరఖాస్తుదారు, సహారా గ్రూప్ ప్రయత్నాల ద్వారా జమ చేశామని ఎస్ఐసీసీఎల్ తెలిపింది. నవంబర్ 2023లో సహారా గ్రూప్ చీఫ్ సుబ్రతా రాయ్ మరణం తర్వాత.. గ్రూప్ తన ఏకైక నిర్ణయాధికారిని కోల్పోయిందని ఎస్ఐసీసీఎల్ పేర్కొంది. ఆయన తన జీవితకాలంలో గ్రూప్ తరపున అన్ని నిర్ణయాలు తీసుకున్నారని.. దివంగత సుబ్రతా రాయ్ కుటుంబ సభ్యులు సహారా గ్రూప్ రోజువారీ వ్యాపార కార్యకలాపాలు, నిర్వహణలో పాల్గొనలేదని.. అయితే పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడాలనే కుటుంబ సభ్యుల కోరికను దృష్టిలో ఉంచుకుని సహారా గ్రూప్ ఆస్తులను సాధ్యమైనంత ఎక్కువ ధరకు విక్రయించాలని.. ఈ కోర్టు జారీ చేసిన ఆదేశాలను పాటించాలని, సహారా గ్రూప్ బాధ్యతలను తీర్చాలని, ప్రస్తుత ధిక్కార చర్యలను ముగించాలని నిర్ణయించినట్లుగా పిటిషన్‌లో పేర్కొంది. వాటాదారుల ప్రయోజనాల కోసం, ముఖ్యంగా సహారా గ్రూప్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్ఐసీసీఎల్ తెలిపింది.ఎస్ఐసీసీఎల్ ప్రకారం.. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, ఆచరణీయమైన ఆఫర్లు లేకపోవడం, అనేక పెండింగ్ వ్యాజ్యాల కారణంగా ఈ ప్రయత్నాలు ఎలాంటి సానుకూల ఫలితాలను ఇవ్వలేదని.. ఇది సమష్టిగా కొనుగోలుదారుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని, ఆస్తుల మార్కెట్ సామర్థ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేసిందని తెలిపింది. దివంగత సుబ్రతా రాయ్ కుటుంబ సభ్యులు, సహారా గ్రూప్, ఇతర సీనియర్ అధికారులపై బహుళ దర్యాప్తు సంస్థలు విచారణలు ప్రారంభించడం ద్వారా ప్రయత్నాలు మరింత క్లిష్టంగా మారాయని ఎస్ఐసీసీఎల్ పేర్కొంది. తాము పేర్కొన్నవన్నీ సమాంతర, సమన్వయం లేని చర్యలు పెట్టుబడిదారులు, డిపాజిటర్ల మనసులో గందరగోళం, విరుద్ధమైన కథనాలు, అవసరమైన అనుమానాలను సృష్టించడమే కాకుండా సహారా గ్రూప్ తన ఆస్తులను డబ్బు ఆర్జించడానికి, కోర్టు ఆదేశాలను పాటించడానికి చేస్తున్న ప్రయత్నాలను సమర్థవంతంగా అడ్డుకుంటున్నాయని పిటిషన్‌లో వెల్లడించింది.

## నిజమైన భారతీయులు నిన్నటి మ్యాచ్‌ను వీక్షించరు : సంజయ్‌రౌత్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్29( వెలుతురు):**
భారత్–పాకిస్థాన్ క్రికెట్ జట్ల మధ్య ఆదివారం రాత్రి జరిగిన ఆసియాకప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో దేశ ప్రధాని, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా పలువురు ప్రముఖులు భారత క్రికెట్ జట్టుకు అభినందనలు తెలియజేశారు. కానీ కొందరు మాత్రం ఈ విజయంపై స్పందించలేదు. దాంతో భారత జట్టును అభినందించని వారిపై బీజేపీ విమర్శలు గుప్పించింది. వారంతా పాకిస్థాన్ సపోర్టర్‌లు అని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. బీజేపీ పేరును ప్రస్తావించకుండానే విమర్శలు గుప్పించారు. నిజమైన జాతీయవాదులు అసలు నిన్నటి మ్యాచ్‌ను చూడనే చూడరని ఆయన వ్యాఖ్యానించారు. మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా భారత క్రికెట్ జట్టు ట్రోఫీని స్వీకరించకపోవడం అనేది ఒక పెద్ద డ్రామా అని విమర్శించారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు 10 రోజుల క్రితం మోసిన్ నఖ్వీతో కరచాలనం చేసిన ఘటనకు సంబంధించిన వీడియోను తాను ఎక్స్ ఖాతాలో పోస్టు చేశానని చెప్పారు. అప్పుడు షేక్ హ్యాండ్ ఇచ్చి, ఇప్పుడు ట్రోఫీని నిరాకరించడం డ్రామా కాకపోతే మరేందని ప్రశ్నించారు. అసలు పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడేందుకు ఒప్పుకుని భారత్.. మనదేశపు సైన్యాన్ని, పహల్గామ్ మృతులను, మృతుల కుటుంబాలను అవమానించిందని రౌత్ వ్యాఖ్యానించారు. మ్యాచ్ ఆడటం ఎందుకు, ట్రోఫీని నిరాకరించడం ఎందుకు..? అని ఆయన ప్రశ్నించారు.



# టిమిండియాకు చిరంజీవి, పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు


## తెలుగుతేజానికి ప్రశంసల వెల్లువ

ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించి, చారిత్రక మైలురాయిని చేరుకుంది. ఈ అద్భుత విజయంతో దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. భారత జట్టు ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యం పై ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. యువ ఆటగాడు తిలక్ వర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడడంతో అతనిపై కూడా ప్రశంసల వర్షం కురుస్తుంది. తాజాగా మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో.. ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా చూపించిన ప్రదర్శన అద్భుతం. టీమ్ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యం, సంయమనం మెచ్చుకోవల్సిందే. ప్రత్యేకంగా తిలక్ వర్మకు అభినందనలు. ప్రతి భారతీయుడికి ఇది గర్వకారణం" అని తెలిపారు. టాలీవుడ్ హీరో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా భారత జట్టు సభ్యులపై ప్రశంసలు కురిపిస్తూ పోస్ట్ పెట్టారు. టీమ్ ఇండియా మరోసారి తమ సత్తా చూపించింది. తొమ్మిదోసారి ఆసియా కప్ టైటిల్ కైవసం చేసుకుంది. జట్టు సమష్టికృషితోనే ఈ చారిత్రక విజయం సాధ్యమయ్యింది అని అన్నారు. ఇది మన భారతదేశానికి ముందస్తు దసరా కనుక. దీన్ని దేశమంతా సెలబ్రేట్ చేసుకుంటుంది అని పవన్ కళ్యాణ్ పోస్ట్ చేయగా, ఇది కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తమిళ, మలయాళ సినీ తారలు కూడా భారత జట్టును అభినందించారు. మలయాళ సూపర్ స్టార్లు మమ్ముట్టి, మోహన్ లాల్, తదితరులు భారత జట్టు విజయాన్ని మెచ్చుకున్నారు. మమ్ముట్టి మాట్లాడుతూ, "టీమిండియా కేవలం ఆసియా కప్ గెలవడమే కాకుండా, అన్ని మ్యాచ్‌లలో పకడ్బందీగా ఆధిపత్యం చూపించింది. ఇది వారి అసాధారణ సామర్థ్యాన్ని నిరూపిస్తుంది" అని పేర్కొన్నారు.యువ నటుడు నిఖిల్ సిద్ధార్థ్ కూడా తన ఆనందాన్ని ట్విట్టర్‌లో పంచుకున్నారు. ఈ విజయం భారత క్రికెట్‌కి గర్వకారణం. తిలక్ వర్మ మంచి ఆటగాడు, అతని ప్రదర్శన చాలా అద్భుతంగా ఉంది అంటూ అభినందనలు తెలిపారు.





# మనల్ని మనం ప్రేమించడమే నిజమైన ప్రేమ : సమంత



టాలీవుడ్ స్టార్ నటి సమంత మళ్లీ తన వ్యక్తిగత జీవితం, ఆలోచనలు గురించి ఓపెన్‌గా మాట్లాడారు. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. సమంత చెప్పినదాని ప్రకారం, 20 ఏళ్ల వయసులో తాను గుర్తింపు కోసం పరుగులు పెట్టి, రెస్ట్ లేకుండా జీవితం గడిపేసిందని, ఆ ప్రక్రియలో తనను తాను కోల్పోయానని పేర్కొన్నారు. ప్రేమ అంటే ఏమిటో ఎవరూ చెప్పలేదు. కానీ 30 ఏళ్లకు వచ్చేసరికి మహిళలు చూసే ప్రతి విషయం భిన్నంగా ఉంటుంది. అందం, ఆలోచనల్లో మార్పు వస్తుంది" అని చెప్పారు. మనల్ని మనమే ప్రేమించుకోవడమే నిజమైన ప్రేమ అని ఇప్పుడు అర్థమైంది. నా ఆలోచన విధానాన్ని పూర్తిగా మార్చుకున్నాను. గతంలో చేసిన తప్పుల జ్ఞాపకాలను మోయడం మానేశాను. ప్రతి అమ్మాయి కూడా ఇలాగే ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అంటూ భావోద్వేగంగా మాట్లాడారు.ఇక అభిమానులకు పలు విషయాల గురించి సూచించిన సమంత.. జీవితాన్ని ఆస్వాదించండి, పరుగు తగ్గించండి. మీరు మీలా ఉన్నప్పుడే గర్వంగా, ధైర్యంగా, ఆనందంగా ఉండగలరు. అప్పుడే నిజమైన స్వేచ్ఛ అనుభూతి వస్తుంది" అని చెప్పారు.ఈ వ్యాఖ్యలతో సమంత చైతన్యతో విడాకుల తర్వాత ఎదుర్కొన్న ఒత్తిడి నుంచి బయటపడే ప్రయత్నం చేస్తోందని, ఇంకా పూర్తిగా తేరుకోలేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఆమె చెప్పిన మాటల్లో కొత్త ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. కెరీర్ మొదట్లో ఎన్నో ఇబ్బందులు పడ్డ సమంత ఆ తర్వాత మెల్లగా నిలదొక్కుకొని స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పెద్ద హీరోలతో సినిమాలు చేస్తూ ఓ రేంజ్‌కి వెళ్లిన తర్వాత అక్కినేని హీరో నాగ చైతన్యని వివాహం చేసుకుంది. నాలుగేళ్ల తర్వాత ఎందుకో వారిరివురు విడిపోయారు. ఇప్పటికీ వారి విడాకులకి సంబంధించి క్లారిటీ లేదు. ఇక మయోసైటిస్ బారిన పడి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సమంత క్రమంగా కోలుకొని కెరీర్‌పై ఫోకస్ పెట్టింది. ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ, బన్నీ లాంటి సినిమాలతో సమంత క్రేజ్ బాలీవుడ్‌కి కూడా పాకింది. ప్రస్తుతం నిర్మాతగా కూడా సత్తా చాటుతుంది.

# నందమూరి తారకరత్న జ్ఞాపకాల్లో ఆలక్య





ఒకటో నంబర్ కుర్రాడు' సినిమాతో హీరోగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు నందమూరి తారకరత్న. ఎన్నో సినిమాల్లో కథానాయకుడిగా నటించి మెప్పించారు. కేవలం హీరోగానే కాకుండా విలన్ గానూ అదరగొట్టాడీ నందమూరి హీరో. అమరావతి సినిమాలో తారకరత్న విలనిజానికి ఏకంగా నంది అవార్డు కూడా వచ్చింది. తాత ఎన్టీఆర్ లాగే సినిమాలతో పాటు రాజకీయాల్లోనూ రాణించాలనకున్న తారకతర్న ఊహించని విధంగా చిన్న వయసులోనే ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయాడు. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న అతను గుండెపోటుకు గురయ్యాడు. సుమారు 23 రోజుల పాటు ఆస్పత్రిలో చికిత్స పొందిన తర్వాత 2023 ఫిబ్రవరి 18 శివరాత్రి రోజున తుదిశ్వాస విడిచాడు. తారకరత్న మరణంతో నందమూరి కుటుంబ సభ్యులు, అభిమానులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇక ప్రేమించి పెళ్లి చేసుకున్న అతని భార్య అలేఖ్యా రెడ్డి ఇప్పటికీ ఈ విషాదాన్ని జీర్ణించుకోలేకపోతోంది. నిత్యం తారకరత్నతో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ జీవితాన్ని గడుపుతోంది. తాజాగా మహాలయ అమావాస్య సందర్భంగా తన ముగ్గురు పిల్లలతో కలిసి తారకరత్నకు నివాళులర్పించింది. అనంతరం ఇందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసి ఎమోషనల్ అయ్యింది. నా మనసులో భరించలేని బాధ ఉంది. అది ఎప్పటికీ మానిపోని గాయమని తెలుసు. నీ కళ్లు శాశ్వతంగా మూసుకున్న తర్వాతే నీ కోరిక నెరవేరింది. అదే క్షణంలో మిగతావన్నీ కూడా నీతో పాటే వెళ్లిపోయాయి. ప్రస్తుతం నాకు బాధ కలిగించే రోజుల్లో.. నీ కథను తిరిగి వ్రాయడానికి చాలా ఆసక్తిగా ఉన్న ప్రపంచంలో ప్రయాణిస్తున్నా. కాలం గడిచే కొద్దీ నిన్ను మరింతగా మిస్ అవుతున్నా. కొన్ని రోజుల పాటు ఊపిరి పీల్చుకోవడానికి చాలా కష్టంగా అనిపించించింది. దుఃఖం నా గొంతును చుట్టుకున్నట్లు, నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నట్లుగా.. అయినప్పటికీ నేను ఆశను వదులుకోను.. ఎందుకంటే నీ గుండె చప్పుడు ఇప్పటికీ నాలో బతికే ఉంది. అది ఎన్నటికీ నిన్ను గుర్తు చేస్తుంది' అంటే తన భర్తపై తనకున్న ప్రేమకు అక్షర రూపమిచ్చింది తారకరత్న. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. నందమూరి అభిమానులు అలేఖ్యా రెడ్డికి ధైర్యం చెబుతూ కామెంట్స్ పెడుతున్నారు.



# తండ్రి అడుగుజాడల్లో అజిత్ కుమారుడు

తన విజయాల వెనుక భార్య షాలిని హస్తం ఎంతో ఉందని చెబుతూ ప్రముఖ తమిళ నటుడు అజిత్ కుమార్ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. రీసెంట్‌గా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలను ఎలా బ్యాలెన్స్ చేస్తున్నారన్న విషయంపై స్పందించారు. భార్య షాలిని సహకారం లేకపోతే తాను ఇంతదూరం రావడం సాధ్యపడేదికాదని అజిత్ స్పష్టంగా పేర్కొన్నారు. "మేము 2002లో పెళ్లి చేసుకున్నాం. అప్పటినుంచి ఆమె నాకు బలంగా నిలిచింది. నేను రేసింగ్‌కు తిరిగి వచ్చినప్పుడు కూడా ఆమె నాతోపాటే వచ్చేది. ఇంటి విషయాలు, పిల్లల సంరక్షణ, నా పనులపై దృష్టి అన్నింటినీ సమర్థంగా నిర్వహించేది అని ఆయన అన్నారు. పిల్లలు పుట్టిన తర్వాత షాలిని ఎక్కువగా ఇంటికే పరిమితమైపోయినా, మోటార్ స్పోర్ట్స్ పట్ల ఆసక్తిని మాత్రం కొనసాగిస్తోందని తెలిపారు. తన కుమారుడు గో–కార్టింగ్ ప్రారంభించిన విషయాన్ని వెల్లడించిన అజిత్, "అతను రేసింగ్‌ను కొనసాగిస్తాడో లేదో అతడే నిర్ణయించాలి. సినిమాలు అయినా, రేసింగ్ అయినా నేను నా అభిప్రాయాలను పిల్లలపై రుద్దను. వారు తమ ఇష్టమైన దారిని ఎంచుకోవాలి. వారికి నేను పూర్తి మద్దతు ఇస్తాను," అని అన్నారు. వృత్తిపరంగా తరచూ ప్రయాణాల్లో ఉండడం వల్ల పిల్లలతో గడిపే సమయం కొంత మేర కోల్పోతున్నానని, కానీ నిజంగా ప్రేమించే పనిని చేస్తే కొన్ని త్యాగాలు అవసరమేనని భావోద్వేగంగా పేర్కొన్నారు. ప్రొఫెషనల్ రేసర్‌గా అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించిన అజిత్ ఇటీవల 24హెచ్ దుబాయ్ కారు రేసింగ్ పోటీలో తన జట్టుతో కలిసి మూడో స్థానం సాధించగా, ఇటలీలో జరిగిన 12 రేస్‌లోనూ మూడో స్థానం దక్కించుకున్నారు. సినిమాల పరంగా ఈ ఏడాది 'పట్టుదల' మరియు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అజిత్, త్వరలో తన తదుపరి సినిమా వివరాలను అధికారికంగా ప్రకటించనున్నట్టు సమాచారం. రేసింగ్ ట్రాక్‌లో వేగంగా పరిగెత్తే అజిత్, జీవితాన్ని మాత్రం నెమ్మదిగా, విలువలతో, ప్రేమతో నడిపించడంలోనూ ముందున్నారు.





## రాజాసాబ్ ఇంట్రో సాంగ్ సంగతేంటి..? ప్రభాస్ ఫ్యాన్స్‌కు మారుతి అదిరిపోయే అప్‌డేట్

టాలీవుడ్ దర్శకుడు మారుతి డైరెక్షన్‌లో గ్లోబల్ స్టార్ ప్రభాస్ నటిస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ రాజాసాబ్ . హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్ , ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్, రిద్దికుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు.ఈ ఏడాది సమ్మర్‌లోనే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సినిమా వాయిదాలు పడుతూ ఫైనల్‌గా సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమాలో అదిరిపోయే ఇంట్రడక్షన్ సాంగ్ ఉండబోతుందని ఇప్పటికే ఓ వార్త తెరపైకి వచ్చింది. తాజాగా ప్రభాస్ ఇంట్రో సాంగ్ షూటింగ్ పూర్తయిందని.. తనకు చాలా సంతోషంగా ఉందని సోషల్ మీడియా ద్వారా ప్రకటించి అభిమానుల్లో జోష్ నింపుతున్నాడు డైరెక్టర్ మారుతి. ఫస్ట్ సింగిల్‌గా రాబోతున్న ఈ ఇంట్రో సాంగ్‌ను మారుతి టీం ప్రభాస్ బర్త్ డే సందర్భంగా అక్టోబర్ 23న గ్రాండ్‌గా లాంచ్ చేయనుంది. రాజాసాబ్ ట్రైలర్‌ను నేడు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో సాయంత్రం 6 గంటలకు లాంచ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభాస్ కోసం ఎలాంటి విజువల్ గ్లింప్స్‌ను రెడీ చేశాడోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు



# నేచురల్స్ లుక్స్‌లో డింపుల్‌హయతి

అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. బోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సినిమా పై డింపుల్ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో ఈ ముద్దుగుమ్మ మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరి ఈ చిన్నదానికి హిట్ అందుతుందేమో చూడాలి. సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

# రాష్ట్ర ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు

# గిన్నిస్ రికార్డు కెక్కిన తెలంగాణ బతుకమ్మ

## చరిత్రలో కనివిని ఎరగని రీతిలో ఒకే ప్రాంతంలో అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆడిన మహిళలు

## గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధనకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 29:** ప్రతి ఇంట్లో, ప్రతి ఊరిలో, ప్రతి గుమ్మంలో బతుకమ్మ పండుగ వెలుగులు నింపాలని, ఈ పండుగ మనందరికి సంతోషం, ఐక్యత, సౌభ్రాతృత్వం అందించాలని, రాష్ట్ర ప్రజలను సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో దీవించాలని ప్రకృతి దేవత బతుకమ్మను ప్రార్థించారు రాష్ట్ర ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈరోజు గ్లోబల్ స్థాయికి మన బతుకమ్మ వెళ్ళింది ఎంత శ్రద్ధతో నిష్టతో భక్తితో పవిత్రతతో బతుకమ్మ ఆడి రికార్డు సృష్టించిన అక్క చెల్లెమ్మలందరికీ వందనాలు పట్టుదలతో కృషి చేస్తే ఏదైనా సాధించగలం అని మీరు నిరూపించారు నేడు తెలంగాణ బతుకమ్మ కీర్తినీ లిమకా బుక్ ఆఫ్ రికార్డు కి ఎక్కించి మహిళా మణులు తెలంగాణ సత్తా చాటారు తెలంగాణ ఆడబిడ్డలు దేన్నైనా సాధిస్తారని ఈరోజు నిరూపించారు ఆకాశాన్ని తీర్చుకొని అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి కి, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కి, అధికారులందరికీ ధన్యవాదాలు తెలంగాణ బతుకమ్మకు ఘన విజయాన్ని కలిగించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు

### మెగా బతుకమ్మ

**63.11 ఫీట్స్ హైట్ , 36 ఫీట్స్ విడ్త్ , 11 లేయర్స్ , 10.7 టన్నుల 9 రకాల పూలు , 300 మంది మూడు రోజుల పాటు శ్రమించి మెగా బతుకమ్మను పేర్చారు**



















Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com